

# జై భీమ్

తెలుగు దినపత్రిక

POWER OF PEOPLE

సమస్యలపై సమరంగా

Jai Bheem TV
STRUGGLE FOR JUSTICE

సామాన్యుడి ఆయుధంగా




సంపుటి - 06 | సంచిక 223 | ఎడిటర్ : బరిగెల శివ | గురువారం 10, జూలై 2025 | పేజీలు 8 | వెల రూ. 5

పబ్లిషర్స్ తెలంగాణ : హైదరాబాద్, ఆంధ్రప్రదేశ్ : విజయవాడ, ఢిల్లీ, కర్ణాటక, బెంగళూరు, తమిళనాడు, చెన్నై, మహారాష్ట్ర, ముంబై, గోవా, కేరళ, ఉత్తరప్రదేశ్, పజాజ్, పశ్చిమబెంగాల్, అమెరికా, లండన్, ఆస్ట్రేలియా, దుబాయ్, మస్కట్




# జగన్ ను చూసి జడుస్తున్నారు

● ఆత్మగౌరవానికి..అణిచివేతకు..మధ్య జరుగుతున్న పోరాటం ● ఆంధ్ర ప్రజల ఆదరాభిమానాలు పొందుతున్న మాజీ సీఎం జగన్మోహన్ రెడ్డి ● రైతుల వెంట జగన్ జగన్ వెంట పోలీసులు ● ఆత్మగౌరవంలో ఎక్కడ తగ్గని మాజీ సీఎం ● జగన్ కోసం తండోపతండాలుగా కదిలి వచ్చిన జనసంద్రం ● అక్రమ కేసులు.. భౌతిక దాడులు.. తట్టుకోలేక తలలు బాదుకుంటున్న పోలీసు ఉన్నతాధికారులు ● రాష్ట్రం నలుమూలల రాక్షసముకలు తయారవుతున్నారు ● ఆంధ్ర కూటమి పాలకుల కుట్రలకు ప్రజల తిరుగుబాటు ● రాష్ట్రమంతా ఒకటే మాట మేమంతా జగనన్న వెంటని ● అణిచివేత అంచుల్లోంచి ఆకాశమంత ఎత్తు ఎదుగుతున్న మాజీ సీఎం జగన్మోహన్ రెడ్డి డాక్టర్ బరిగెల శివ

హైదరాబాద్ (జై భీమ్ డెస్క్)

ఆంధ్రప్రదేశ్ ప్రజలు మాజీ సీఎం జగన్మోహన్ రెడ్డిపై పెంచుకుంటున్న ఆదరభిమానాలను చూసి కూటమి ప్రభుత్వం తట్టుకోలేకపోతుందని డాక్టర్ బరిగెల శివ తీవ్రంగా విమర్శించారు. బుధవారం చిత్తూరు జిల్లా బంగారుపాళ్యం ప్రాంతంలో మామిడి రైతులను ఆదుకోవడానికి వాళ్లకు అండగా నిలుస్తూ పరామర్శించడానికి వైయస్సార్సీపి పార్టీ నాయకత్వంలో అధికారిక కార్యక్రమం నిర్వహించుకోగా అడుగడుగున పోలీసులు అడ్డుకట్టలు వేస్తూ కేవలం 500 మంది రైతులకు మాత్రమే అనుమతులు కలవని ప్రజలను చిత్రహింసలు పెట్టిన సన్నివేశాలు దేశమంతా చూస్తున్నారన్నారు. ప్రజల మనోభావాలను రైతుల మనోభావాలను దెబ్బతీయడంలో - మిగతా 3లో..



డాక్టర్ బరిగెల శివ

జై భీమ్ సంస్థల ఫౌండర్, చైర్మన్



## ప్రతిపక్షాల ఆరోపణలపై ఘాటుగా స్పందించిన సీఎం

2

11 సంవత్సరాల రాష్ట్ర గణాంకాలతో దంచి కొట్టారు

ప్రతిపక్ష నేతల బండారాన్ని ఆధారాలతో సహా బయటపెట్టారు

దమ్ముంటే జలవాటాలపై అసెంబ్లీలో చర్చ వేదికకు ప్రతిపక్షం సమ్మతించాలి

దేవుడిదిగొచ్చి ఎదురుపడిన నీటి వాటాలో రాజీ పడేదిలేదు

రైతు సంక్షేమం కోసం ఎంతటి వారినైనా ఎదిరిస్తాం

దేశంలోనే మొట్టమొదటిగా రైతు పక్షాన నిలబడుతున్న ప్రభుత్వం కాంగ్రెస్సే

నీటిపారుదల శాఖ పవర్ ప్లాంట్ ప్రజెంటేషన్‌లో సీఎం రేవంత్ రెడ్డి

## నమీబియా పర్యటనలో మోడీ

### ఆ దేశ అత్యున్నత పురస్కారం ప్రదానం

న్యూఢిల్లీ,జూలై9(జై భీమ్ న్యూస్) :
నమీబియా పర్యటనలో భాగంగా ప్రధాని నరేంద్ర మోదీ ఆ దేశ అత్యున్నత పౌర పురస్కారాన్ని అందుకున్నారు. 'ఆర్డర్ ఆఫ్ ది మోస్ట్ ఏన్షియంట్ వెల్‌విట్షియా మిరాబిలిస్' పురస్కారాన్ని నమీబియా అధ్యక్షురాలు నెతుంబో నంది-ద్వైత్వా బుధవారం ప్రధాని మోదీకి అందజేశారు. ఈ అవార్డు అందుకున్న తొలి భారతీయ నేత మోడీ కావడం విశేషం. 2014లో అధికారం చేపట్టినప్పటి నుంచి మోదీకి ఇది 27వ అంతర్జాతీయ పురస్కారం. ఐదు దేశాల పర్యటనలో భాగంగా చివరిదైన నమీబియాలో ప్రధాని మోదీ ప్రస్తుతం పర్యటిస్తున్నారు. ప్రధాని హోదాలో ఆ దేశాన్ని సందర్శిస్తుండటం ఇదే మొదటిసారి. ఇక్కడ పర్యటిస్తున్న మూడో భారత ప్రధాని కూడా ఆయనే. ఈ క్రమంలోనే నమీబియా అధ్యక్షురాలితో ద్వైపాక్షిక చర్చలు నిర్వహించారు. ఆరోగ్య సంరక్షణ, ఇంధనం తదితర రంగాల్లో సహకారాన్ని బలోపేతం చేసుకునేందుకు ఇరుదేశాలు నాలుగు ఒప్పందాలపై సంతకం చేశాయి. ఈ నెల 2 నుంచి ప్రధాని మోదీ ఐదు దేశాల పర్యటన ప్రారంభించిన విషయం తెలిసిందే. ఇప్పటికే ఘనా, ట్రినిడాడ్ అండ్ టొబాగో, అర్జెంటీనా, బ్రెజిల్ దేశాల్లో పర్యటించారు. ద్వైపాక్షిక భాగస్వామ్యాన్ని పెంపొందించేందుకు ఆయా దేశాల నేతలతో చర్చలు జరిపారు. బ్రెజిల్‌లోని రియో వేదికగా నిర్వహించిన బ్రిక్స్ సదస్సులో పాల్గొన్నారు. ప్రస్తుత పర్యటనలో అర్జెంటీనా మినహా మిగతా నాలుగు దేశాల అత్యున్నత పురస్కారాలను అందుకోవడం విశేషం.

## ఆధ్యాత్మిక జీవనంతో పాటు.. ప్రకృతి వ్యవసాయం

2

రాజకీయాల నుంచి తప్పకున్నాక అదే నా ప్రాధాన్యం

హోంమంత్రి అమిత్ షా ఆసక్తికర వ్యాఖ్యలు





## తొలి అడుగులో.. సమస్యల వెల్లువ

మంత్రులు ఎక్కడికి వెళ్లినా సమస్యల ప్రస్తావన

పరిష్కరించదగ్గవే అయినా నిర్లక్ష్యం తగదు

సమస్యలపై నిర్లక్ష్యం వహిస్తే స్థానిక ఎన్నికల్లో దెబ్బ

2

## కర్నాటక సిఎం మార్పు ఊహాగానాలు

ప్రియాంకతో డికె శివకుమార్ భేటీ

7

జై భీమ్ తెలుగు దినపత్రిక POWER OF PEOPLE
సమస్యలపై సమరంగా Jai Bheem TV STRUGGLE FOR JUSTICE సామాన్యుడి ఆయుధంగా

# మానవత్వాన్ని చాటుకున్న కొండూరు గ్రామస్తులు

**కులమతాలకు సంబంధాలు లేకుండా అంత్యక్రియలు జరిపించిన వైనం**
**ఘనంగా డప్పు చప్పుళ్ళతో స్వర్గ రథం పై అంత్యక్రియలు**
**కులం ఏదైనా మనం మనుషులం అంటూ ఏకమైన గ్రామస్తులు**
**కలసి కట్టుగా బుడిగ జంగాల కులస్తునికి అంత్యక్రియలు చేపట్టిన కొండూరు గ్రామ ప్రజలు**



**రాయపర్తి (జై భీమ్ న్యూస్)**

వరంగల్ జిల్లాలో మానవతం వెళ్ళు విరిసింది. మనిషి మరణానికి కులమతాలు ఏంటని మానవతా దృక్పథంతో గ్రామస్తులు ఏకమై ఎవరు లేని బుడిగా జంగాల కులస్తుడికి కలిసి కట్టుగా అంత్యక్రియలు నిర్వహించిన సంఘటన పలువురిని కాల్చి వేసింది.. మనిషి పుట్టుక గొప్ప విషయం కానీ కుల మత ప్రాంతీయ భేదాలతో ఒకరిపై ఒకరు విషం చిమ్ముతున్న రోజుల్ల ఆనింపక్కన పెట్టీ మనం మనుషులం అనే అంకిత భావతంతో ఆ గ్రమస్తులు కలిసి చేసిన పనిని చూసి పలువురు ఆ గ్రామ ప్రజలకు అభినందిస్తున్నారు. వివరాల్లోకి వెళితే వరంగల్ జిల్ల రాయపర్తి మండలం కొండూరు గ్రామంలోనీ ప్రభుత్వ పాఠశాలకు ఎదురుగా కొన్ని సంవత్సరాలుగా ఆగ్రామన్ని తమ ఉపాధిగా మలచుకొని తెల్లవారు జామున తన తంబురాతో ఊరిని మేలుకొలుపే బుడిగా జంగాలా వ్యవస్థకు చెందిన వ్యక్తి అకాల మరణం చెందటంతో దిక్కు తొచనీ స్థితిలో రోడ్డు పక్కనే పడుకో బెట్టి నిస్సహాయ స్థితిలో ఉండిపోయారు. చనిపోయిన వ్యక్తి ఇద్దరు కుమార్తెలు ఒక కుమారుడు ఉండగా రోజు ఇంటింటికి వెళ్లి తిరిగి భిక్షం అడుక్కుంటే కానీ కడుపు నిండని ఆకుంటుంబాన్ని చూసి గ్రామస్తులు కంటతడి పెట్టారు. రోడ్డుపక్కన శవంతో రాత్రంతా నిధురించిన ఆ కుటుంబ సభ్యులను చూసి చలించిపోయిన ఆగ్రమస్తులు చందారుపాకంగా దాదాపు 35 వెయ్యిల రూపాయలను జమ చేసి అతనికి అంత్యక్రియలను ఘనంగా నిర్వహించారు. చి అని చిదరించుకునే రోజుల్లో ఆ కుటుంబానికి కులమత భేదం లేకుండా అందరూ కలిసి స్వయంగా దగ్గరుండి ఆ కుటుంబ సభ్యుడికి ధహనసంస్కారాలు నిర్వహించడం పై పలువురు నేతలు కొండూరు గ్రామస్థుల ఔదార్యానికి కృతజ్ఞతలు తెలిపారు. గ్రామంలోని ఊర చెరువులో పంచాయితీ సెక్రటరీ రాజు జేసిబీ సహాయంతో గుంతను తవ్వించి బాధిత కుటుంబ సభ్యుల తో పాటుగా సిబ్బందితో కలిసి పూడ్చి వేశారు. దీంతో మనుషుల్లో మానవత్వం అనేది ఇంక బతికే ఉంది అంటూ సహాయం చేసిన ప్రతి ఒక్కరికీ ఆ కుటుంబ సభ్యులు పేరు పేరున ధన్యవాదాలు తెలియ చేసారు.. అంతే కాకుండా రాయపర్తి మండల పొలిస్తేషన్ లో విధులు నిర్వర్తిస్తున్న ఎస్ఐ ముత్యం రాజేందర్ బాధిత కుటుంబ సభ్యుల స్థితి గతులను చూసి చలించిపోయి 3000 ఆర్థిక సహాయాన్ని అందించి తమ మానవత్వాన్ని చాటారు. ఈ కార్య క్రమంలో గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున తరలి వచ్చి దహన సంస్కారం చేసి మానవత్వాన్ని చాటి మేము ఉన్నామంటూ ఆ కుటుంబానికి ధైర్యం చెప్పిన విధానం పలువురిని కలచివేసింది.

# ప్రతిపక్షాల ఆరోపణలపై ఘాటుగా స్పందించిన సీఎం





**11 సంవత్సరాల రాష్ట్ర గణాంకాలతో దంచి కొట్టారు**
**ప్రతిపక్ష నేతల బండారాన్ని ఆధారాలతో సహా బయటపెట్టారు**
**దమ్ముంటే జలవాటాలపై అసెంబ్లీలో చర్చ వేదికకు ప్రతిపక్షం సమ్మతించాలి**
**దేవుడిదిగొచ్చి ఎదురుపడిన నీటి వాటాలో రాజీ పడేదిలేదు**
**రైతు సంక్షేమం కోసం ఎంతటి వారినైనా ఎదిరిస్తాం**
**దేశంలోనే మొట్టమొదటిగా రైతు పక్షాన నిలబడుతున్న ప్రభుత్వం కాంగ్రెస్సే**
**నీటిపారుదల శాఖ పవర్ ప్లాంట్ ప్రజెంటేషన్‌లో సీఎం రేవంత్ రెడ్డి**

**హైదరాబాద్ జై భీమ్ డెస్క్:-**

“కృష్ణా, గోదావరి నదీ జలాల్లో తెలంగాణ హక్కులను ఎవ్వరికీ తాకట్టు పెట్టం. ఎంతటి వారొచ్చినా నిటారుగా నిలబడి కొట్లాడుతం. దేవుడే ఎదురుగా వచ్చి నిలబడినా ఎదురించి ప్రజలకు అండగా నిలబడుతాం. తెలంగాణ ప్రజల్లో శాశ్వతంగా, గొప్పగా నిలిచిపోయే విధంగా మా విధానం ఉంటుంది. ప్రజల హక్కులను తాకట్టు పెట్టం..” అని ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి తేల్చి చెప్పారు. ప్రజలు ఒక విశ్వాసం, నమ్మకంతో మాకు అవకాశం ఇచ్చారు. తెలంగాణ ప్రజల హక్కుల విషయంలో దేవుడే వచ్చి ఎదురుగా నిలబడినా దేవుడినైనా ఎదురించి తెలంగాణ ప్రజల తరఫున నిలబడుతం. కృష్ణా, గోదావరి జిలాల్లో తెలంగాణ హక్కుల విషయంలో ఎవ్వరూ అధైర్య పడొద్దు అని భరోసానిచ్చారు. కృష్ణా, గోదావరి నదీ జలాలు : వినియోగం : వివాదాలు అన్న అంశంపై జరిగిన, జరుగుతున్న పరిణామాలపై జ్యోతీరావు పూలె ప్రజా భవన్‌లో నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ముఖ్యమంత్రి , ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క తో పాటు మంత్రులు, ప్రభుత్వ సలహాదారులు, ఎంపీలు, ఎమ్మెల్సీలు, ఎమ్మెల్యేలు, వివిధ కార్పొరేషన్ చైర్మన్లు, అధికారులు పాల్గొన్నారు. కృష్ణా జలాలపై గత ప్రభుత్వంలో జరిగిన పరిణామాలతో పాటు ప్రాణహిత %-% చేవెళ్ల ప్రాజెక్టు ప్రాధాన్యత, దాన్ని తర్వాత క్రమంలో తుమ్మడిహెట్టి నుంచి మేడిగడ్డకు స్థల మార్పు, తదనంతర పరిణామాలపై మంత్రి గారు మరో ప్రజెంటేషన్ రూపంలో సమగ్రంగా వివరించారు. మేడిగడ్డలో నీటిని నిలువ చేస్తే ప్రమాదకర పరిస్థితులు ఎదురవుతాయని నేషనల్ డ్యామ్ సేఫ్టీ అథారిటీ నివేదికలోని అంశాలను విడమరిచి చెప్పారు. అనంతరం ముఖ్యమంత్రి మాట్లాడుతూ, కృష్ణా, గోదావరి నదీ జలాల విషయంలో జరిగిన, జరుగుతున్న పరిణామాలపై శాసనసభలో అర్థవంతమైన చర్చ జరగాల్సిన అవసరం ఉందన్నారు. నదీ జలాల కేటాయింపుల్లో తెలంగాణ హక్కుల కోసం ప్రభుత్వం తీసుకోబోయే చర్యలపై పాలసీ డాక్యుమెంట్‌ను సభ ముందు అందజేస్తామని చెప్పారు. స్పీకర్ అనుమతితో నీటి పారుదల రంగ నిపుణులు, న్యాయ శాఖ నిపుణులు, స్టేక్ హోల్డర్స్ అందరినీ ఆహ్వానించి ఒక మంచి సానుకూల వాతావరణంలో చర్చ జరగాల్సిన అవసరం ఉందని అన్నారు. తెలంగాణ శాశ్వత హక్కులను కాపాడుకోవడం కోసం స్పష్టమైన విధానంతో ముందుకు వెళ్లాల్సిన అవసరం ఉందన్నారు. ప్రజలకు వాస్తవాలు చేరవేయడమే ప్రభుత్వ ఉద్దేశమని స్పష్టం చేశారు. వరద జలాలను వినియోగించుకుంటామని ఆంధ్రప్రదేశ్ వాదనను ముఖ్యమంత్రి గారు తోసిపుచ్చారు. ముందు నికర జలాల్లో వాటా తేలాలన్నారు. నికర జలాల్లో వాటా తేలిన తర్వాత మిగులు, వరద జలాల్లో ప్రోరేటా ప్రకారం ఇరు రాష్ట్రాలకు కేటాయింపులు జరగాలన్నారు. “నీటి వాటాలో తెలంగాణ హక్కుల కోసం సంబంధిత సంస్థలు, కేంద్ర ప్రభుత్వం ముందు వాదనలు వినిపించడమే కాకుండా న్యాయస్థానాల్లో పోరాడుతున్నాం. ఈ విషయంలో నీటి పారుదల శాఖ మంత్రి స్వయంగా సమన్వయం చేస్తున్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత పెండింగ్‌లో ఉన్న ప్రాజెక్టులను పూర్తి చేసి ఉంటే నీటి వాటాలో రాష్ట్ర హక్కులు దక్కేవి. హైదరాబాద్‌లో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రజలు కూడా నివశిస్తున్న నేపథ్యంలో హైదరాబాద్ నగరానికి ఉమ్మడి కోటా కింద నీటి వాటా కోరి ఉంటే ఈరోజు పరిస్థితి కొంత భిన్నంగా ఉండేది.



తెలంగాణ నీటిని రాయలసీమకు తరలించడం వల్ల శ్రీశైలం, నాగార్జునసాగర్, పులిచింతల ప్రాజెక్టుల పరిధిలో విద్యుత్ ఉత్పత్తి కేంద్రాలు పనికిరాకుండా పోయే ప్రమాదం ఏర్పడింది. ఈ రకంగా తక్కువ ధరకు లభించే విద్యుత్ విషయంలోనూ అన్యాయం జరిగింది. ఉమ్మడి రాష్ట్రంలో చేపట్టిన కల్వకుర్తికి నీటి కేటాయింపులను పూర్తి చేయలేదు. బీమా, నెట్టెంపాడు, నల్గొండకు గ్రావిటీతో తీసుకెళ్లే ఎస్ఎల్ బీసీ పూర్తి చేయలేదు. ఏ ఒక్క ప్రాజెక్టూ పూర్తి చేయని కారణంగా తెలంగాణకు అన్యాయం జరిగింది. ఉమ్మడి రాష్ట్రంలో గోదావరి నదిపై 2007-08 లో ప్రాణిహిత చేవెళ్ల (డాక్టర్ బీఆర్ అంబేద్కర్ సుజల స్రవంతి) ప్రాజెక్టు తుమ్మడిహెట్టి నుంచి ప్రాంతాన్ని, అంచనాలను, పేరును మార్చడమే కాకుండా బేసిన్ల సాకుతో రంగారెడ్డి, నల్గొండ జిల్లాల్లోని ఆయకట్టును తొలగించడం వల్ల నష్టం జరిగింది. ఉమ్మడి రాష్ట్రంలో ఆనాటి ప్రభుత్వం 54 లక్షల ఎకరాలకు నీరిస్తే, ఎకరాకు 93 వేల రూపాయలు ఖర్చయింది. తెలంగాణ ఏర్పడిన తర్వాత ప్రభుత్వం 15 లక్షల ఎకరాలకు నీరు ఇస్తే, ఎకరాకు 11.47 లక్షల రూపాయలు ఖర్చు చేసింది. ఇలా ప్రతి విషయంలోనూ ప్రజలకు వాస్తవాలు తెలియజేయాల్సిన అవసరం ఉంది. నీటి వాటాలకు సంబంధించిన అంశాలపై జరిగిన, జరుగుతున్న పరిణామాలపై సమగ్రమైన చర్చ జరగాల్సిన అవసరం ఉంది” అని ముఖ్యమంత్రి పేర్కొన్నారు. వాస్తవాల ప్రాతిపదికన ఒక నివేదికను అందించారని ఈ సందర్భంగా ఉత్తమ్ కుమార్ రెడ్డికి ముఖ్యమంత్రి అభినందనలు తెలియజేశారు.

# తొలి అడుగులో..సమస్యల వెల్లువ

**మంత్రులు ఎక్కడికి వెళ్లినా సమస్యల ప్రస్తావన**
**పరిష్కరించదగ్గవే అయినా నిర్లక్ష్యం తగదు**
**సమస్యలపై నిర్లక్ష్యం వహిస్తే స్థానిక ఎన్నికల్లో దెబ్బ**

**అమరావతి,జూలై9(జై భీమ్ న్యూస్):**

రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఏర్పడి ఏడాదైన సందర్భంగా చేపట్టిన తొలి అడుగు కార్యక్రమంలో సమస్యలు వెల్లువెత్తుతున్నాయి. ప్రజలు పుంఖానుపుంఖాలుగా సమస్యలను ప్రస్తావిస్తున్నారు. ఇవన్నీ కూడా పరిష్కరించదగ్గవే. అయితే ఏ మేరకుచిత్తశుద్ధితో ముందుకు వెళతారన్నది ముఖ్యం. ఇటీవల వారసత్వ మార్పిడి విషయంలో వచ్చిన దరఖాస్తులే ఇందుకు నిరదర్శనం. ఈ సమస్య సరిష్కారం కోసం ప్రభుత్వం సక్సెసేషన్ కార్యక్రమం చేపట్టబోతున్నది. ఇందులో వంద రూపాయలకే తండ్రి నుంచి సంక్రమించిన హక్కులకు పట్టా లభించబోతున్నది. అలాగే ఇల్లు తదితర సమస్యలుకూడా ఇలాగే ఉన్నాయి. వీటిని కూడా పరిష్కరించాలని కోరుతున్నారు . సమస్యలు పరిష్కరించకుంటే వచ్చే స్థానిక ఎన్నికల్లో తీవ్రప్రభావం చూపగలదు. దీనిని దృష్టిలో ఉంచుకునే టిడిపి అధినేత, రాష్ట్ర ముఖ్యమంత్రి తొలి అడుగు కార్యక్రమాన్ని రూపొందించారని చెబుతున్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానంగా ఇళ్లు, ఇంటి స్థలాలు, తాగునీరు, వైద్యం, రోడ్లు, వ్యవసాయానికి సాయం వంటి అంశాలపైనే ఎక్కువగా వినతులు ఉన్నట్లు- నియోజకవర్గ ఇన్చార్జీలు చెబుతున్నారు. గైర్హాజరుకు అవకాశం లేకుండా ఇంటింటికీ నేతలు, కార్యకర్తలు వెళ్లాల్సిన సమయంలో ఎవరూ గైర్హాజరు కాకుండా సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగిస్తున్నారు. ప్రతి ఇంటికీ ఒక లోకేషన్ చొప్పున ఫీడ్ చేసిన ట్యాబ్లను నేతలకు ఇస్తున్నారు. ఒక ఇంటి పర్యటన పూర్తయిన తరువాతే మరో ఇంటి వివరాలు ట్యాబ్లో కనిపించేలా రూపకల్పల చేయడం విశేషం. అలాగే ఒక్కో ఇంటికి మూడు నిముషాల సమయం ఇస్తున్నారని, రోజుకు కనీసం 30 ఇళ్లకు వెళ్లేలా కార్యక్రమాన్ని రూపొందించారని తెలిసింది. స్థానిక ఎన్నికలను దృష్టిలో ఉంచుకునే ప్రతి ఎంఎల్ఎను ఇంటింటికి వెళ్లాలని ముఖ్యమంత్రి నిర్దేశిరచారని చెబుతున్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా మంత్రులతో పాటు శాసనసభ్యులు, శాసనమండలి సభ్యులు క్షేత్రస్థాయికి వెళ్లాలని చంద్రబాబు ఆదేశించిన సంగతి తెలిసిందే. దీనికోసం పలువురు పార్టీ నేతలకు కూడా నియోజకవర్గ ఇన్చార్జ్ బాధ్యతలను అప్పగించారు. ప్రజల నుంచి వచ్చిన వినతులను, ఆ కుటు- ంబంలోని సభ్యుల ఫోటోలతో సహా ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన డాష్బోర్డులో అప÷-లోడ్ చేయాలని సిఎం సూచించారు. అయితే, ఈ కార్యక్రమం ప్రారంభమైనప్పటి నుండి ప్రజల నుండి వినతుల వర్షం కురుస్తోందని టిడిపి నాయకులు చెబుతున్నారు. వివిధ సమస్యలపై ప్రజలు వినతలు పెద్ద సంఖ్యలో అందిస్తుడటం టిడిపి నేతలకు కొంత ఇబ్బందికరంగా మారింది. స్థానిక ఎన్నికలు జరిగేలోగా వీటిని పరిష్కరించకపోతే, వినతులు ఇచ్చిన వారే మరో రకంగా స్పందించే అవకాశం ఉంటుందన్న అభిప్రాయాన్ని వీరు వ్యక్తం చేస్తున్నారు. వాస్తవానికి వచ్చే ఏడాది ఆరంభంలోనే పంచాయితీలు, మండల పరిషత్, గ్రామీణ, పట్టణ స్థానిక సంస్థలకు ఎన్నికలు జరగాల్సి ఉంది. 2021లో ఈ విభాగాలకు ఎన్నికలు జరగ్గా, తిరిగి 2026 ప్రారంభంలో ఎన్నికలు నిర్వహించాల్సి ఉంటుంది.

# ఆధ్యాత్మిక జీవనంతో పాటు.. ప్రకృతి వ్యవసాయం

**రాజకీయాల నుంచి తప్పుకున్నాక అదే నా ప్రాధాన్యం**
**హోంమంత్రి అమిత్ షా ఆసక్తికర వ్యాఖ్యలు**

**న్యూఢిల్లీ,జూలై9(జై భీమ్ న్యూస్):**

రాజకీయాల నుంచి తప్పుకున్నాక ఆధ్యాత్మికకార్యక్రమాలతో పాటు, ప్రకృతి వ్యవసాయంతో కాలం గడుపుతానని కేంద్ర హోం మంత్రి అమిత్ షా కీలక వ్యాఖ్యలు చేశారు. ప్రజా జీవనం నుంచి వైదొలిగిన అనంతరం భవిష్యత్ ప్రణాళికపై స్పష్టత ఇచ్చారు. వేదాలు, ఉపనిషత్తులు చదవడంతో పాటు- ప్రకృతి వ్యవసాయంపై దృష్టిపెడతానని చెప్పారు. గుజరాత్, మధ్యప్రదేశ్, రాజస్థాన్ రాష్ట్రాల సహకార సంఘాల మహిళలతో మాట్లాడుతూ పలు ఆసక్తికర విషయాలు పంచుకున్నారు. రిటైర్మెంట్ తర్వాత వేదాలు, ఉపనిషత్తులు చదవడంతోపాటు-, ప్రకృతి వ్యవసాయానికే సమయాన్ని కేటాంచాలని నిర్ణయించుకున్నా. రసాయన ఎరువులతో పండించే పంటలతో వివిధ ఆరోగ్య సమస్యలు వచ్చే ప్రమాదం ఉంది. ప్రకృతి వ్యవసాయం వల్ల ఎన్నో ప్రయోజనాలు ఉన్నాయి. శరీరాన్ని వ్యాధులకు దూరంగా ఉంచడంతోపాటు- వ్యవసాయ ఉత్పాదకతను పెంచుతుందని అమిత్ షా పేర్కొన్నారు. సహకార శాఖ మంత్రిగా తన ప్రయాణం ఎంతో అద్భుతంగా ఉందని అమిత్ షా పేర్కొన్నారు. హోంశాఖ మంత్రిగా బాధ్యతలు చేపట్టినప్పుడు ముఖ్యమైన శాఖ ఇచ్చారని అందరూ అన్నారు. కానీ, సహకారశాఖ మంత్రి బాధ్యతలు అప్పగించినప్పుడు మాత్రం.. హోంశాఖ కంటే పెద్ద శాఖ ఇచ్చారని నేను భావించా. ఎందుకంటే ఈ శాఖ దేశంలోని రైతులు, పేదలు, గ్రామాలు, పశు సంపద కోసం పనిచేస్తుందని కేంద్ర మంత్రి వివరించారు.

# ఎస్ఆర్‌హెచ్, హెచ్‌సీఏ వివాదంలో బిగ్ ట్విస్ట్

**హెచ్‌సీఏ ప్రెసిడెంట్ జగన్మోమన్రావు అరెస్ట్**

**హైదరాబాద్,జూలై9(జై భీమ్ న్యూస్):**

ఎస్ఆర్‌హెచ్, హెచ్‌సీఏ వివాదంలో బిగ్ ట్విస్ట్ నెలకొంది. సీఐడీ హెచ్‌సీఏ ప్రెసిడెంట్‌తో పాటు మొత్తం బాడీని అదుపులోకి తీసుకుంది. గత ఐపీఎల్ మ్యాచుల సందర్భంగా ఎస్ఆర్‌హెచ్ హెచ్‌సీఏ మధ్య టికెట్ల వివాదం నెలకొన్న విషయం తెలిసిందే. మ్యాచ్ సందర్భంగా టికెట్స్ కేటాయించలేదని ఆరోపిస్తూ.. కార్పొరేట్ బాక్స్ కు తాళం వేసింది హెచ్‌సీఏ. ఈ ఘటనతో హైదరాబాద్ వదిలి పోతామని ఎస్ఆర్‌హెచ్ యాజమాన్యం వెల్లడించింది. ఈ ఘటనపై విజిలెన్స్ ఎంక్వయిరీకి ప్రభుత్వం ఆదేశించింది. హెచ్‌సీఏ ప్రెసిడెంట్, ఎస్ఆర్‌హెచ్ ఫ్రాంచైజీపై ఒత్తిడి తీసుకొని వచ్చినట్లు- విజిలెన్స్ అధికారులు నిర్ధారించారు. టికెట్ల కోసం ఎస్ఆర్‌హెచ్ యజమాన్యాన్ని ఇబ్బందులకు గురిచేసినట్లు- నిర్ధారణ అయ్యింది. ఎస్ఆర్‌హెచ్ యాజమాన్యం 10 శాతం టికెట్లను హెచ్‌సీఏకు ఫ్రీగా ఇస్తోంది. మరో 10 శాతం టికెట్లు- కావాలని యాజమాన్యంపై ఒత్తిడి తెచ్చినట్టు- విజిలెన్స్ నివేదికలో బట్టబయలైంది. ఫ్రీగా 10శాతం టికెట్లు- ఇచ్చే ప్రసక్తి లేదని ఎస్ఆర్‌హెచ్ తేల్చి చెప్పింది. ఓపెన్ మార్కెట్లో కొనుగోలు చేసుకునేందుకు అవకాశం ఇవ్వాలని జగన్మోహన్ రావు డిమాండ్ చేశారు. హెచ్‌సీఏ ద్వారా రిక్వెస్ట్ పెడితే టికెట్లు- ఇచ్చేందుకు ఎస్ఆర్‌హెచ్ ఒప్పుకుంది. తనకు వ్యక్తిగతంగా 10శాతంటికెట్లు- కావాలని జగన్మోహన్ డిమాండ్ చేశారు. ఇలా 30 శాతం టిక్కెట్లు- కావాలంటూ సన్‌రైజర్స్ హైదరాబాద్‌ను జగన్మోహన్ రావు బెదిరించినట్లు- తేలింది. వ్యక్తిగతంగా టికెట్లు- ఇచ్చే ప్రసక్తి లేదని ఎస్ఆర్‌హెచ్ తేల్చి చెప్పింది. టికెట్లు- ఇవ్వకపోవడంతో మ్యాచ్‌ల సందర్భంగా ఇబ్బందులకు గురిచేశారు. లక్నో మ్యాచ్ సందర్భంగా వీఐపీ గ్యాలరీలకు తాళాలు వేశారు. యాజమాన్యాన్ని తీవ్ర ఇబ్బందులకు గురి చేసినట్లు- విజిలెన్స్ నివేదికలో నిర్ధారణ అయ్యింది. దీంతో హెచ్‌సీఏపై చర్యలకు విజిలెన్స్ సిఫారసు చేసింది.

## సంపాదకీయం

# రైతు ఆత్మహత్యల నిరోధంలో నిర్లక్ష్యం !

ప్రభుత్వాలు గొప్పగా రైతులను అన్ని విధాలుగా ఆదుకుంటున్నామని, పంటపెట్టుబడులు అందిస్తున్నా మని, రుణమాఫీలు చేస్తున్నామని ప్రకటించుకుంటోంది. అలాగే నీటి తీరువా రద్దు, ఉచిత విద్యుత్ సౌకర్యాలుకూడా అందిస్తున్నామని చెబుతోంది. ఎన్నిచేసినా పంటలకు గిట్టుబాటు ధరలు రావడం లేదు. పండిన పంటల కొనుగోళ్లు సకాలంలో సజావుగా సాగడం లేదు. బీమా పథకాలు అందడం లేదు. ఈ సమస్యలపై ప్రభుత్వాలు చర్చించడం లేదు. అందుకే దేశంలో మొత్తం ఆత్మహత్యల్లో 11 శాతం రైతులవే ఉంటున్నాయి. ఆత్మహత్యల రేటులో ప్రతి లక్షమంది జనాభాకు రైతులు 1.4 శాతం మంది ఆత్మహత్య చేసుకుంటున్నట్లు గణాంకాలు చెబుతున్నాయి. అభివృద్ధిచెందిన రాష్ట్రాలైన దక్షిణాదిలోనే అత్యధికంగా రైతు ఆత్మహత్యలు ఉన్నాయి. పంటనష్టం,దివాళా, వ్యవసాయ సంబంధ సమస్యలు రైతు ఆత్మహత్యలకు ప్రధాన కారణాలని కేంద్రం విశ్లేషించింది. రైతుల ఆత్మహత్యలపై ప్రబుత్వాలు సీరియస్‌గా ఆలోచించడం లేదు. ఎందుకిలా జరుగుతుందో చర్చించడం లేదు. కూలీ రేట్లు అధికమవ్వడం, వాతావరణ దుష్పరి ణామాలు, ధరలు పెరుగుదల వంటివి కూడా కర్షకుల ఆత్మహత్యలకు దారితీస్తున్నాయి. పేద రైతులు ప్రధానంగా అప్పులపై ఆధారపడి వ్యవసాయం చేస్తారు. తక్కువ సమయంలోనే అప్పులు చెల్లించాల్సి ఉండటంతో తీవ్ర ఒత్తిడికి గురవుతున్నారు.అధిక వడ్డీరేట్లు ఉండటం, మొదటి దఫా అప్పు చెల్లించక పోవడంతో రెండోదఫా నిరాకరించ డం, రైతులకు ఇవ్వాల్సిన రుణాలను ఇతర రంగాలకు మళ్లించడం వంటివి కూడా సమస్యలుగా మారుతు న్నాయి. రైతులకు కొంత మొత్తంలోనే రుణాలిచ్చిన బ్యాంకులు.. రుణమాఫీని కూడా క్రమశిక్షణా రాహిత్యం గా చూపుతున్నాయి. అది ఆర్థిక వ్యవస్థకు మంచిదికాదని ప్రభుత్వాలకే హితవు చెబుతున్నాయి. జీవన వ్యయం రోజురోజుకు పెరిగిపోతుండటంతో దాన్ని అందుకోలేని రైతు ఆత్మహత్యే శరణ్యం అనుకుం టున్నాడు. రైతులకు వచ్చే అరకొర ఆదాయంతో కనీస అవసరాలు తీర్చుకోలేక, ప్రత్యామ్నాయ ఆదాయ వనరులు లభించక వ్యవసాయ వృత్తిలోనే కూరుకు పోవడంతో రైతు తీవ్ర మానసిక క్షోభతో ఆత్మహత్యకు పాల్పడుతున్నాడని అర్థం చేసుకోవచ్చు. అప్పు అనేది సామాజికంగా రైతును కుంగదీస్తుంది. తనకు వచ్చే ఆదాయంతో అప్పు తీర్చలేకపోతున్నాడు. దీనికి తోడు కుటుంబ ఖర్చులు పెరుగుతున్నాయి. గతంలో మాదిరిగా ఇంటిల్లిపాది వ్యవసాయ పనుల్లో పాలుపంచు కునే పరిస్థితులు ఇప్పుడు లేవు. దీంతో కుటుంబ సభ్యులను సంతృప్తి పరచలేక.. పరువు పోతోందనే ఆవేదనతో..నిస్సహాయ స్థితిలో రైతులు ఆత్మహత్యల కు పాల్పడుతున్నారు. ఆత్మహత్యలు ఆగాలంటే.. పంటలకు గిట్టుబాటు ధరను కల్పించడం చాలా కీలకం. రైతు హక్కులు కూడా మానవ హక్కులే. దానిపై ఒక సమగ్ర విధానాన్ని రూపొందించాలి. వ్యవస్థాగత రుణాలు కల్పించాలి. రైతులకు సరైన శిక్షణ ఇచ్చి లాభాలు పొందేటట్టు చేయాలి. సామాజికం గా పౌరులు, మీడియా, ఇతర స్వచ్ఛంద సంస్థలు రైతు సమస్యలను తీవ్రమైన, ముఖ్యమైన అంశంగా పరిగణించి ఆత్మహత్య నివారణ అవగాహన కార్యక్రమాలు చేపట్టాలి. రైతులేని రాజ్యం నిలువదు. రైతుని కాపాడుకుంటేనే దేశం సస్యశ్యామలం అవుతుంది. అందుకే రైతుల ఆత్మహత్యలను నిరోధించి, రైతుకు ముఖ్యమైన స్థానం ఇచ్చి కాపాడాల్సిన అవసరం తక్షణావసరంగా గుర్తించాలి. మనదేశం వ్యవసాయ ఆధారిత దేశం కావడంతో దాదాపు 83 కోట్ల మందికి పైగా ప్రజలు వ్యవసాయంపై ఆధారపడి ఉన్నారు. 70 శాతం గ్రామీణ మహిళలు వ్యవసాయం జీవనాధారంగా జీవిస్తున్నారు. 1991లో వచ్చిన సంస్కరణల తర్వాత మూడు లక్షల మంది రైతులు ఆత్మహత్యలకు పాల్పడ్డారని నేషనల్ క్రైమ్ రికార్డ్స్ బ్యూరో లెక్కలు చెబుతున్నాయి. దేశంలో రోజుకు సగటున 46 మంది రైతులు ఆత్మహత్యలు చేసుకుంటున్నారు. అంటే ప్రతి అరగంటకు ఒక రైతు చనిపోతున్నాడని అర్థం చేసుకోవచ్చు. వ్యవసాయం అసంఘటిత రంగంలో ఉండటంతో పథకాలు కూడా లబ్ధిదారులకు సరిగా చేరడం లేదు. అందుకే తెలుగు రాష్ట్రాల్లో రైతులకు బాగానే చేయూత లభిస్తున్నా.. ఆశించిన ఫలితాలు రావడం లేదు. తెలంగాణలో, రుణమాఫీ, రైతు భరోసా లాంటి పథకాలున్నాయి. ఏపీలోనూ అన్నదాతకు ఆర్థిక సాయం అందుతోంది. అయినా సరే రైతులు నిలదొక్కుకోలేకపోతున్నారు. వ్యవసాయం లో పేరుకుపోయిన సమస్యలు కర్షకుల్ని కుంగదీస్తున్నాయి. అందుకు కేవలం ఆర్థిక సాయంతో అన్నదాతకు భరోసా ఇవ్వడం కుదరదని చాలామంది నిపుణులు కూడా అభిప్రాయపడుతున్నారు. వ్యవసాయ దిగుబడుల విషయంలోనూ మన దేశం చాలా వెనుకబడి ఉంది. హరిత విప్లవం తర్వాత దిగుబడి పెరిగిన మాట నిజమే అయినా.. ఇతర దేశాలతో పోలిస్తే మన దగ్గర ఉత్పాదకత ఇంకా తక్కువ గానే ఉంది. ఇక పంటలు అమ్ముకోవడానికి రైతులు నానా యాతన పడుతున్నారు. మార్కెట్లల్లో తీవ్ర అవినీతి చోటు చేసుకుంటోంది. ప్రభుత్వాలు ఈ అవినీతిని కట్టడి చేయలేక చేతులెత్తేస్తున్నాయి. అందుకే ఏటా మద్దతు ధర ప్రకటిస్తున్న పంటలకు కూడా పూర్తిస్థాయి ఆ ధర దక్కడం లేదు. వ్యవసాయంలో మహిళలు అత్యధిక సంఖ్యలో ఉన్నారు. కాబట్టి వారి సంక్షేమానికి ప్రత్యేక పథకాలు రూపొందించాలి. రుణాలు, రుణ హామీలు, రుణ బదిలీలు, మాఫీలు అన్నింటికి చట్టబద్ధత కల్పించి ప్రభుత్వాలు, బ్యాంకులు జవాబుదారీగా వ్యవహరిం చాలి. ప్రధానంగా వ్యవసానుబంధ రంగాలను పెద్ద ఎత్తున ప్రోత్సహించాలి. కోళ్లపెంపకం, పశువుల పెంపకం, కూరగాయల సాగను ప్రోత్సహించాలి. వీటికి మార్కెట్ సౌకర్యం కల్పించాలి. రైతు సమస్యల పరిష్కారం లక్ష్యంగా 2004లో ప్రొఫెసర్ ఎంఎస్. స్వామినాథన్ అధ్యక్షతన జాతీయ రైతు కమిషన్ ఏర్పాటు చేశారు. పంటలకు మద్దతు ధరలపై శాస్త్రీయత ఉండాలనే అభిప్రాయం వచ్చింది. అనేక సూచనలు చేసింది. వాటిని ముందుగా అమలు చేయాలి. సుప్రీంకోర్టు రైతు ఆత్మహత్యల అంశాన్ని చాలా ప్రాధాన్యాంశంగా పరిగణించింది. రైతులు చనిపోయాక పరిహారం ఇచ్చి అదే పరిష్కారం అనుకోవడమే తప్పని సూత్రీకరించింది. బ్యాంకుల నుంచి రుణాలు తీసుకుని మళ్లీ వాటిని చెల్లించకలేక రైతులు ఆత్మహత్యలకు పాల్పడుతున్నారు. దశాబ్దాల తరబడి రైతులు చనిపోతున్నా ఆత్మహత్యల వెనుక అసలైన సమస్యను పరిష్కరించే చర్యలు లేకపోవడంపై సుప్రీం ఆశ్చర్యం వ్యక్తం చేసింది. అయితే సంక్షోభాల నివారణకు శాస్త్రీయ దృక్పథం అవసరం. అప్పుడే వ్యవసాయం పురోగమించ గలదు. ఆత్మహత్యలను నిరోధించగలం. ఉత్పత్తిని పెంచగలం. దేశ ఆర్థిక వ్యవస్థలో ప్రధాన భాగస్వామిని చేయగలం.

# జగన్‌ను చూసి..జడుస్తున్నారు

మొదటి పేజీ తరువాయి

కూటమి ప్రభుత్వం పోలీస్ అధికారులను వాడుకుంటున్నారని రైతులు తీవ్రంగా వ్యతిరేకిస్తున్నారు.కష్టకాలంలో రైతులకు ప్రభుత్వం అండగా నిలవాల్సింది పోయి రైతులకు కనీస గిట్టుబాటు ధర చెల్లించకుండా ఇబ్బందులు పెడుతూ ఉండడాన్ని ప్రతిపక్ష నేతగా జగన్ రెడ్డి తీవ్రంగా పరిగణించి నేరుగా రైతులతో కలుస్తూ వాళ్లతో మమేకమై వాళ్ళ కష్టనష్టాలను తెలుసుకుంటూ వాళ్లకు తగిన న్యాయం జరగాలని ప్రభుత్వానికి వ్యతిరేకంగా న్యాయ పోరాటాలు కొనసాగిస్తున్న సందర్భంలో పోలీస్ అధికారులు అడుగడుగున అరెస్టుల పర్వాన్ని కొనసాగిస్తూ ప్రజలను రైతులను నేరుగా బెదిరించే కార్యక్రమాలు చేపడుతున్నారన్నారు.ఎంత అణచివేస్తే అంత ఉవ్వెత్తున పైకి లేసే శక్తి సామర్థ్యాలను ప్రదర్శించిన ఆంధ్ర ప్రజల మనసుల్లో సుస్థిరమైన స్థానాన్ని సంపాదించుకోవడం కోసం జగన్మోహన్ రెడ్డి చేస్తున్న ఒంటరి పోరాటం వెలకట్టలేనిదన్నారు.దగా పడుతున్న రైతులను ధైర్యంగా ఆదుకోవడంలో జగన్మోహన్ రెడ్డి చూపిస్తున్న ఆత్మగౌరవ పోరాటం తెలుగు రాష్ట్రాల్లోనే కాకుండా ఇతర రాష్ట్రాలను కూడా ప్రభావితం చేస్తుందన్నారు.ప్రతిపక్ష నేత నోట నుండి నేరుగా పోలీసు అధికారులపై వ్యతిరేక విమర్శలు లేవనెత్తబడుతూ ఘాటైన వాక్యాలతో రైతులను రౌడీలుగా చిత్రీకరించే ప్రయత్నం చేస్తున్న పోలీస్ శాఖ కూటమి ప్రభుత్వ అండదండలతో రైతులను వేధించొద్దని హెచ్చరించారన్నారు.తనపై ఏమైనా కోపం ఉంటే కూటమి ప్రభుత్వం గానీ పోలీస్ అధికారులు కానీ తనతో నేరుగా పోరాడాలి కానీ సామాన్య రైతుల మీద పెత్తనం చెలాయిస్తే ఊరుకునే ప్రసక్తే లేదని తెలుపడాన్ని పూర్తిగా సమర్థిస్తున్నామన్నారు.పోలీసు వ్యవస్థ శాంతి భద్రతలను రక్షించడానికి రైతులను కాపాడడానికి ఉండాలి గాని ప్రభుత్వం ఏది చెబితే అది పాటించి ప్రజాక్షేత్రంలో అబాసపాలు కావద్దన్నారు.చిత్తూరు జిల్లా జగన్ రాకతో కిక్కిరిసిన జనసంద్రంలో మునిగిపోగా ప్రజల అభిమానాన్ని ఏ విధంగా కట్టడి చేయాలో పోలీసులకే అంతుచిక్కలేదన్నారు.చివరకు లాఠీ చార్జ్ చేయాల్సిన పరిస్థితులు ఏర్పడగా మాజీ సీఎం జగన్ నేరుగా కాన్వాయ్ దిగి జనంలోనికి నడవడం రాజకీయ చరిత్రను తలపించిందన్నారు.మాజీ సీఎంను చూడడానికి తండోపతండాలుగా కదలి వచ్చిన జనాన్ని చూసి కూటమి నాయకులు, కూటమి ప్రభుత్వం బింబెత్తిపోతున్నారన్నారు.జగన్మోహన్ రెడ్డిని ఆంధ్ర ప్రజలు గుండెలకు అద్దుకోవడాన్ని చూస్తుంటే అసెంబ్లీ ఎన్నికలలో వైఎస్ఆర్సిపి నేతలు ఏ విధంగా ఓడిపోయారు రా బాబు అంటూ జనం కన్నీటి పర్యంతమవుతున్నారన్నారు. పోలీస్ అధికారులు కడుతున్న అక్రమ కేసుల వల్ల అత్యున్నత న్యాయస్థానంలో కూటమి ప్రభుత్వం, పోలీసు వ్యవస్థ తలదించుకునే పరిస్థితులు ఎదురవుతున్నాయన్నారు.కక్ష సాధింపులో భాగంగానే వైఎస్ఆర్సిపి నేతలపై కరుడుగట్టిన కేసులు కడుతూ చిత్రహింసలకు గురి చేస్తున్నారన్నారు.ప్రభుత్వం ఏర్పడినది ప్రజలకు సేవ చేయడానికి గాని కక్షలను పెంచి నాయకులను నాశనం చేయడానికి కాదని కూటమి ప్రభుత్వం ఎప్పుడు గురుతెరుగుతుందో వాళ్లకే తెలియడంలేదన్నారు.ఒక్కన్ని ఎదుర్కోవడానికి ఇంతమంది జతకట్టాల అంటూ ప్రజల తిరుగుబాటు చూశాక జగన్మోహన్ రెడ్డి విలువ ఏ స్థాయికి పెరిగిపోతుందో అర్థమవుతుందన్నారు.ఎంత అనిచివేస్తే అంత ఆత్మగౌరవంతో ఎదిగే నేతల్లో జగన్మోహన్ రెడ్డి ఒకరని గతంలో కేంద్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు కేంద్ర ప్రభుత్వం నేతలతో పోరాడిన జగన్మోహన్ రెడ్డి అక్రమ కేసులకు బలై 18 నెలల పాటు జైలు జీవితాన్ని గడిపాడని గుర్తుకు చేశారు.ఆంధ్ర ప్రదేశ్ సీఎంగా తను ఏం చేశారు నేడు ప్రజలు సోషల్ మీడియా వేదికగా వాళ్ల వాళ్ల మనోభావాలను వెల్లడిస్తూ ఉంటే జగన్ సామర్థ్యం ఎంతలా కొనసాగిందో తెలిపోతుందన్నారు.వైయస్సార్సీపి రాష్ట్ర కార్యవర్గం ఏ కార్యక్రమం తలపెట్టిన కూటమినేతల కన్నా పోలీస్ అధికారులే కక్ష సాధింపులకు పాల్పడుతూ విచ్చలవిడిగా అక్రమ అరెస్టులు,అక్రమ కేసులతో బంధిస్తూ ,నిర్బంధిస్తూ అడుగడుగున అడ్డుపడుతున్నారు.ప్రజాసేవను పక్కనపెట్టి పగలను కొనసాగిస్తున్న కూటమినేతలను చూసి ఆంధ్ర జనం చిదరించుకుంటున్నారన్నారు. ప్రజల్లో బలమైన, సుస్థిరమైన స్థానం సంపాదించుకున్న జగన్మోహన్ రెడ్డిని కూటమినేతలంతా టార్గెట్ చేస్తూ జగన్ పై ప్రజలకున్న అభిమానాన్ని మరింతగా పెంచుతున్నారన్నారు.అదే సందర్భంలో జగన్మోహన్ రెడ్డికి దక్కుతున్న జనాధారణను చూసి తట్టుకోలేకపోతున్నారన్నారు. మాయమాటలు చెప్పి అడ్డదారిలో గద్దెనెక్కారని ప్రజలంతా కూటమి ప్రభుత్వాన్ని తీవ్రంగా విమర్శిస్తూ మండిపడుతున్నారు.ఒకవైపు పార్టీలు మారుతున్న నేతలు మరోవైపు ప్రభుత్వ కుట్రలను చేదించుకుంటూ కరుడుగట్టిన దాడులను ఎదుర్కొంటూ ఒక్కడై చెక్కుచెదరని గుండె ధైర్యంతో ముందుకు సాగుతున్న జగన్మోహన్ రెడ్డి నాయకత్వం భవిష్యత్ తరాల యువతను ప్రభావితం చేస్తుందన్నారు.కూటమి ప్రభుత్వం రైతులను మోసం చేస్తుండడంతో అమరావతి నిర్మాణం నీటమునుతుండడం రైతులు భూములు ఇచ్చేది లేదంటూ తేల్చేస్తుండడం కూటమి అసమర్థపు పాలనకు నిదర్శనంగా మారిందన్నారు.రైతుల భూముల్లో ప్రభుత్వాలు వ్యాపారం చేసే స్థాయికి దిగజారిపోయాయన్నారు.అమరావతిలో భూములు కొన్న వ్యాపారస్తుల జాబితాలను రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా విడుదల చేయాల్సి ఉందని డిమాండ్ చేశారు.మత విద్వేషాలను రెచ్చగొట్టడంలో కూటమి ప్రభుత్వాన్ని మించిన ప్రభుత్వం దేశంలోనే ఎక్కడ లేదన్నారు.



**రైతు గుండెకు జగన్ అండ..**

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో వరి రైతులు, మిర్చి రైతులు పొగాకు రైతులు మామిడి రైతులు సామాన్య రైతులు వాళ్లు వాళ్లు పండిస్తున్న పంటలకు గిట్టుబాటు ధర లభించక మనోవేదనకు లోనవుతుండడంతో రాష్ట్రవ్యాప్తంగా రైతులను ఆదుకుంటూ రైతుల పక్షాన ప్రభుత్వంతో ఒంటరి పోరాటం చేయడానికి సంసిద్ధుడైన మాజీ సీఎం జగన్మోహన్ రెడ్డి రైతుల పక్షాన నిలబడుతూ రైతులకు న్యాయం జరిగే వరకు పోరాటాలు చేస్తామని రైతుల గుండెలకు ధైర్యాన్ని నింపుతుండడం ఆంధ్రప్రదేశ్ రైతులకు జగన్మోహన్ రెడ్డి భరోసా కల్పిస్తున్నారన్నారు.సామాన్య రైతులు పడుతున్న ఇబ్బందులను ఆంధ్ర ప్రభుత్వం ఏమాత్రం పట్టించుకోవడం లేదన్నారు.ప్రజాస్వామ్యంలో ప్రతిపక్ష హోదా కలిగిన నేతను అడుగడుగునా వేధించడం కూటమి ప్రభుత్వానికి తగునా అంటూ దానిని ఆంధ్ర ప్రజలు తీవ్రంగా పరిగణిస్తున్నారని ప్రభుత్వం మర్చిపోవద్దన్నారు.మొండితనంతో ప్రజలు ముంచాలని చూస్తే ప్రభుత్వం ఎక్కువ కాలం నిలబడదని ఆంధ్రప్రదేశ్లో జరుగుతున్న ప్రతి సంఘటనను దేశ ప్రజలందరూ తీక్షనంగా వీక్షిస్తున్నారన్నారు.రైతుల కళ్ళల్లో కన్నీళ్లను పెట్టించిన ప్రభుత్వాలు రాజకీయాలకు శాశ్వతంగా దూరమవ్వక తప్పదన్నారు.అధికారంలో కోల్పోయిన నేతను అవమానకరంగాను అణిచివేత ధోరణితో ప్రజలకు దూరం చేయాలని చూస్తే తిరిగి దాని ప్రభావం ప్రభుత్వంపైనే పడుతున్నదన్నారు.కూటమి ప్రభుత్వ పాలన రైతుల కోసం చేస్తున్న మేలు ఏమిటో గణాంకాలతో వివరించి ప్రతిపక్ష నేతను నిలువరించాలి గాని రైతులను పరామర్శించడానికి రైతుల పక్షాన నిలవడానికి ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తుంటే కఠినంగా శిక్షిస్తామని మొండి వైఖరిని ప్రదర్శిస్తున్న కూటమి ప్రభుత్వం అంధకారంలో పడే ఆస్కారం లేకపోలేదని పరోక్షంగా హెచ్చరించారు.అప్పుడే సోషల్ మీడియాలో విపరీతమైన కుట్రలు పన్నుతూ జగన్మోహన్ రెడ్డి తలపెట్టిన రైతు పరామర్శ కార్యక్రమాన్ని చిత్ర విచిత్రంగా నిందలు వేస్తూ కూటమి ప్రభుత్వం అల్పానందం పొందుతుందన్నారు.ఒక్కన్ని తట్టుకోవడానికి 164 మంది నేతలు ప్రతి రోజు ప్రత్యక్ష పరోక్ష మానసిక భౌతిక దాడులకు పాల్పడుతుంటే ఆ నేత దేశ స్థాయిలో ఎంత ధైర్య సాహసవంతుడో దేశ ప్రజలందరూ గుర్తించాలన్నారు.జై భీమ్ సంస్థల చైర్మన్గా డాక్టర్ బరిగెల శివ అను నేను ప్రజా సమస్యలపై పోరాడుతున్న ప్రతి నేతకు అండగా నిలుస్తానని అదే తరహాలో వైయస్సార్సీపి అధ్యక్షులు ఆంధ్రప్రదేశ్ మాజీ సీఎం జగన్మోహన్ రెడ్డికి ప్రజా ఉద్యమాల బాటలో అణువణువునా అండగా నిలుస్తామని హామీ ఇస్తున్నామన్నారు.

# వ్యవసాయంపై కృత్రిమ మేధ ప్రభావం

**స్మార్ట్ వ్యవసాయం వైపు పరుగులు**
**సాగులో కొత్త శకానికి ఆవిష్కరణల నాంది**

**న్యూఢిల్లీ,జూలై9(జై భీమ్ న్యూస్):**

ప్రపంచవ్యాప్తంగా నేడు ప్రతి రంగాన్నీ కృత్రిమ మేధ ప్రభావితం చేస్తోంది. వ్యవసాయ రంగంలోనూ ఈ సాంకేతికత కీలక పాత్ర పోషిస్తోంది. రాబోయే రోజుల్లో సాగు స్వరూపాన్ని ఏఐ పూర్తిగా మార్చివేసేలా ఆవిష్కరణలు జరుగుతున్నాయి. అనేక దేశాలు యాంత్రీకరణను దాటుకుని స్మార్ట్ వ్యవసాయం వైపు పరుగులు తీస్తున్నాయి. ఇండియాలోనూ అటు వైపు అడుగులు పడుతున్నాయి. కృత్రిమ మేధ, డేటా ఆధారిత పరిష్కారాలు సాగులో కొత్త శకానికి నాంది పలుకుతున్నాయి. 1960ల్లో వచ్చిన హరిత విప్లవంతో దేశీయంగా ఆహారోత్పత్తి గణనీయంగా పెరిగింది. అదే సమయంలో నీటికొరత, విచ్చలవిడిగా రసాయన ఎరువులు, పురుగుమందుల వాడకం వంటి సవాళ్లను సాగురంగం ఎదుర్కొం టోంది. వీటికితోడు పంటలపై వాతావరణ మార్పుల ప్రభావం తీవ్రంగా ఉంటోంది. ఈ సమస్యలను పరిష్కరించడానికి, భవిష్యత్ తరాలకు ఆహారభద్రతను అందించడానికి కృత్రిమ మేధ, బిగ్‌డేటా అనలిటిక్స్ వంటి అత్యాధునిక సాంకేతికతలు ఉపయోగపడతాయి.వ్యవసాయంలో స్థిరత్వం సాధించటానికి ఏఐ ముఖ్య సహాయకారిగా మారుతోంది. డ్రోన్లు, సెన్సర్లు తదితరాల ద్వారా రైతులు నేల ఆరోగ్యం, వాతావరణ పరిస్థితులు, పంట పెరుగుదల, తెగుళ్ల గురించి తెలుసుకోవచ్చు. ఈ సాంకేతికతలు వనరులను సమర్థంగా వినియోగించుకోవడానికి, నీటిపారుదల, పంటల రక్షణకు సంబంధించిన నిర్ణయాలు తీసుకోవడానికి తోడ్పడతాయి. ఏఐ ఆధారిత ముందస్తు విశ్లేషణల సాయంతో మార్కెట్ పోకడలను తెలుసుకొని, నష్టాలను తగ్గించుకోవచ్చు. నేల స్వభావం, పంట రకాలు, పర్యావరణ పరిస్థితులకు అనుగుణంగా సాగు పద్ధతులను ఏఐ సాంకేతికత సూచిస్తుంది. వాటిద్వారా పర్యావరణ మార్పుల ప్రభావాన్ని తగ్గించడంతోపాటు- పంటల ఉత్పాదకతను పెంచుకోవచ్చు. ఏఐ ఆధారిత చాట్‌బాట్‌లు, మొబైల్ యాప్‌లతో ఉత్తమ వ్యవసాయ విధానాలను అన్నదాతలకు తెలియజెప్పవచ్చు. సహజవనరుల నిర్వహణ, పర్యావరణ పరిరక్షణలో ఏఐ, డేటా అనలిటిక్స్ కీలకపాత్ర పోషిస్తాయి. ఉపగ్రహ చిత్రాలు, భౌగోళిక సమాచారాన్ని విశ్లేషించడం ద్వారా అటవీ నిర్మూలన, నేల క్షీణత, నీటి కాలుష్యాన్ని పర్యవేక్షించ వచ్చు. పర్యావరణ వ్యవస్థలను, జీవవైవిధ్యాన్ని సంరక్షించడానికి ఇవి తోడ్పడతాయి.ప్రపంచ జనాభా 2050 నాటికి వెయ్యి కోట్లకు చేరుతుందని అంచనా. పెరిగే జనాభాకు అనుగుణంగా పంట దిగుబడులను సాధించాలి. ఆహార కొరతను అధిగమించడానికి ఉత్పాదకతను పెంచడమే పరిష్కారం. ఈ విషయంలో ప్రపంచంలోని చాలా దేశాలు అనేక సవాళ్లు ఎదుర్కొంటు-న్నాయి. వాతావరణ మార్పులు, పెరుగుతున్న కాలుష్యం వల్ల విత్తనాలు విత్తడానికి సరైన సమయాన్ని నిర్ణయించడం రైతులకు సవాలుగా మారింది. కృత్రిమ మేధ సహాయంతో కర్షకులు వాతావరణ పరిస్థితులను విశ్లేషించవచ్చు.?మన దేశంలో వ్యవసాయంలో ఏఐ, డేటా ఆధారిత అనువర్తనాలను విస్తృతంగా ఉపయోగించడానికి ప్రభుత్వ ఏజెన్సీలు, పరిశోధనా సంస్థలు, వ్యవసాయ సంఘాల సమష్టి కృషి అవసరం. ఇండియాలో ఎక్కువమంది చిన్న, సన్నకారు రైతులే. తమకున్న చిన్న కమతాల్లో ఆధునిక పరికరాలను వినియోగించడం వారికి సమస్యగా మారింది. భవిష్యత్తులో సాగు మొత్తం ఏఐ కేంద్రంగానే జరిగే అవకాశం ఉంది. దానికి అనుగుణంగా వ్యవస్థలను సమాయత్తం చేయడం ప్రభుత్వాల కర్తవ్యం.ఇంకా 50 శాతం పైగా ప్రజలు వ్యవసాయంపైనే ఆధారపడి జీవిస్తున్నారు. అందువల్ల ఈ రంగంలో ఎంతగా ప్రోత్సాహం దక్కితే అంతగా పురోగతి లభిస్తుంది. దేశ ఆర్తిక వ్యవస్థకు ఊతంగా ఉంటుంది.




# పాఠశాల్లలో మధ్యాహ్నబోజనానికే కరువు

**మాజీమంత్రి హరీష్ రావు విమర్శలు**

**హైదరాబాద్,జూలై9(జై భీమ్ న్యూస్):**

రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం పాఠశాలల్లో మధ్యాహ్నభోజనం పెట్టలేని దుస్థితిలో ఉందని మాజీ మంత్రి, బిఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్‌రావు విమర్శించారు. విద్యార్థుల కడుపునింపని సీఎం.. విజన్ 2047 గురించి మాట్లాడుతున్నారని ఎద్దేవా చేశారు. విద్యా వ్యవస్థను నిర్వీర్యం చేసిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానికే దక్కుతుందని మండిపడ్డారు. మధ్యాహ్న భోజనం బిల్లులు 3 నెలలుగా చెల్లించలేదు. మెనూ ప్రకారం పోషకాలతో కూడిన భోజనం అందించాల్సి ఉన్నప్పటికీ ప్రభుత్వ అలసత్వం వల్ల ఎక్కడా అమలు కావడం లేదు. విద్యార్థులకు ఒకపూట అన్నంపెట్టే పరిస్థితిలో కూడా లేరా? మంత్రి లేని అనాథగా విద్యాశాఖ ఇంకెన్నాళ్లు ఉండాలి? విద్యాశాఖ చూసేందుకు కాంగ్రెస్‌లో సమర్థమైన మంత్రి లేరా అని హరీశ్‌రావు ప్రశ్నించారు.

# ముఖాముఖితో ప్రజలకు మేలు: వివేక్

**హైదరాబాద్,జూలై9(జై భీమ్ న్యూస్):**

కాంగ్రెస్ పార్టీ మంత్రులతో ప్రజలు నేరుగా కలిసి సమస్య చెప్పుకునే అవకాశం ఉండటం చాలా బాగుందని మంత్రి జి.వివేక్ వెంకటస్వామి తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో నిజంగా ప్రజాపాలన నడుస్తోందని అన్నారు. గాంధీభవన్ లో ఆయన మీడియాతో మాట్లాడుతూ.. మంత్రులతో ముఖాముఖి చాలా మంచి కార్యక్రమం అని తెలియజేశారు. గత ప్రభుత్వం కంటే భిన్నంగా ప్రజాస్వామ్య పాలన నడుస్తోందని, జిల్లాల్లో కూడా కలెక్టర్లు ప్రజాపాలనను సమర్థవంతంగా (ఊ÷బి।-షు। ÷ఔషశ్రి్గ÷ శపషసశషు) నిర్వహిస్తున్నారని, గ్యారంటీల అమలును పరిశీలించడానికి ఇలాంటి కార్యక్రమాలు చాలా అవసరం అని వివేక్ వెంకటస్వామి పేర్కొన్నారు.

జై భీమ్ తెలుగు దినపత్రిక POWER OF PEOPLE Jai Bheem

## మోడీ ప్రభుత్వం తెచ్చిన కార్మిక వ్యతిరేక నాలుగు చట్టాలను వెనక్కి తీసుకోవాలని నిరసన ర్యాలీ

**హన్మకొండ జిల్లా జై భీమ్ న్యూస్**




మోడీ ప్రభుత్వం తెచ్చిన కార్మిక వ్యతిరేక నాలుగు చట్టాలను వెనక్కి తీసుకోవాలని నిరసన ర్యాలీ వేలాది మందితో హనుమకొండ ఎరుపెక్కింది కార్మికులు కర్షకులు దళితులు గిరిజనులు రోడెక్కి బిజెపి ప్రభుత్వాన్ని గద్దె దించుతామని నిరసన ర్యాలీ చేశారు. దేశంలో ఎనిమిది గంటల పనిని తీసేసి 12 గంటలు పనిచేయాలని చట్టం చేశారు దీన్ని నిరసిస్తూ ర్యాలీ ప్రభుత్వ రంగాలను ప్రైవేటీకరణ చేయాలని బిజెపి విధానము దేశ స్వతంత్ర పోరాటంలో లేని బీజేపీ ఈ దేశాన్ని అమ్మడం కోసం దేశ సంపదను అమ్మడం కోసం కార్పొరేట్ సంస్థలకు అన్ని ప్రభుత్వ రంగాలను అప్పజెప్పడం కోసం నాటకం ఆడుతుంది అందరు గమనించాలి. రాజ్యాంగాన్ని ఒక దిక్కు మారుస్తామని ఒక దిక్కు చెబుతూ రైతు వ్యతిరేక చట్టాలు కార్మిక వ్యతిరేక చట్టాలను తీసుకురావడం జరుగుతుంది దేశంలో బీజేపీ హిందూవులు వేరు భారతీయ హిందువులను దోపిడీ చేయడం కోసమే బడా కంపెనీలకు ప్రజాధనాన్ని ఇచ్చేస్తుంది అని సిపిఎం జిల్లా నాయకులు వాంకుడోత్ వీరన్న అన్నారు దీన్ని నిరసిస్తూ ర్యాలీ చేయడం జరిగింది. వామపక్ష పార్టీలు కాంగ్రెస్ సిపిఎం సిఐటియు గిరిజన సంఘం పాల్గొని భారీ ర్యాలీ చేయడం జరిగింది.

## కార్మిక వ్యతిరేఖ చట్టాలను రద్దుచేయాలి

**కేయూ బోధనేతర ఉద్యోగుల నిరసన**




**కేయూ క్యాంపస్ జై భీమ్ న్యూస్ :-**

కార్మికులకు నష్టదాయకమైన నాలుగు లేబర్ కోడు లను రద్దు చేయాలని కేయూ పరిపాలన భావణం ఎదుట బుదవారం బోధనేతర ఉద్యోగుల ఐక్య వేదిక సంగాలు నిరసన తెలిపాయి. దేశవ్యాప్తంగా ఉద్యోగ కార్మికులకు వ్యతిరేక మైన నాలుగు లేబర్ కోడులను రద్దు చేయాలని కార్మిక సంఘాలు పిలుపులో భాగంగా కాకతీయ విశ్వవిద్యాలయంలో బుధవారం సీఐటీయూ ఆధ్వర్యంలో తలపెట్టిన ధర్నా కార్యక్రమానికి విశ్వవిద్యాలయ ఎన్జీవో. టెక్నికల్. అసోసియేషన్ నాయకులు పాల్గొని సంపూర్ణ మద్దతును తెలియజేశారు ఈ కార్యక్రమానికి సిఐటియు నాయకులు కచ్చకాయల చిరంజీవి అధ్యక్షత వహించారు క్లాస్ ఫోర్ట్ ప్రధాన కార్యదర్శి బొక్క మొగిలి మాట్లాడుతూ ఉద్యోగులు ఐక్యమైనప్పుడు మాత్రమే హక్కులు సాధించుకుంటారని విశ్వవిద్యాలయంలో గత 40 ఏళు ్లగా సిఐడియూ నాయకత్వంలో అనేక మంది ఉద్యోగులకు హక్కులు సాధించి పెట్టాయని అలాంటి ఘనత సిఐటి కు మాత్రమే ఉందని అన్నారు 2013 పిఆర్సి సాధించుకోవడం కొరకు అందరూ ఐకమత్యంగా ఉండాలని తెలిపారు ఈ కార్యక్రమంలో ఎన్జీవో ప్రధాన కార్యదర్శి వల్ల లా తిరుపతి మాట్లాడుతూ లేబర్ కోడలను రద్దు చేయాలని సంఘాల ప్రాధాన్యతను క్రమంగా తగ్గిస్తున్నారని ఉద్యోగులు న్యాయపరమైన డిమాండ్లను పరిష్కరించే వరకు మా మద్దతు ఉంటుందని తెలియజేశారు డాక్టర్ గడ్డం కృష్ణ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం కార్మికులకు సాధించుకున్న హక్కులను కేంద్ర ప్రభుత్వం రద్దు చేయడం కార్మిక వర్గ వ్యతిరేక అని అన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన అఖిల భారత విశ్వవిద్యాలయ జాతీయ ఉపాధ్యక్షుడు డాక్టర్ పుల్ల శ్రీనివాస్ మాట్లాడుతూ 29 నాలుగు లేబర్ కోడులను తీసుకురావడం వెనకాల భారతదేశ కార్మికుల కంటే భారత దేశ పారిశ్రామిక నేతలకు అనుకూలంగా చట్టాలు చేయడం పని సమయాన్ని పెంచడం కనీస వేతనం అనేది అమలు చేయకపోవడం బోనస్, పెన్షన్, ప్రావిడెంట్ పండు చట్టాలను నిర్వీర్యం చేయడం ద్వారా కార్మికులకు నష్టం చేసే చట్టాలను తయారు చేసింది వీటికి వ్యతిరేకంగా ఉద్యమించాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో సిపిఎస్ రాష్ట్ర అసోసియేషన్ ప్రెసిడెంట్ తాటి దామోదర్ సిఐటియు రామచందర్ ప్రధాన కార్యదర్శి దేశిని రవి, తదితరులు మాట్లాడారు ఈ కార్యక్రమంలో ఎన్జీవో నాయకులు ప్రెసిడెంట్ నవీన్, యూనిస్, కృష్ణవేణి కుడ్సా నాయకులు ఎన్ రాము నందయ్య రవికుమార్ బాబు ప్రేమ్ సాగర్ మెట్టు రవి తదితరులు పాల్గొన్నారు సిఐటియు నాయకులు శోభన్, పల్లరాజు, దామెర రణధీర్ ఇ సందీప్, శోభ తదితరులు పాల్గొన్నారు.

ప్రధాన డిమాండ్లు.

1) ఉద్యోగులందరికీ ఈపీఎఫ్ ఈఎస్ఐ కల్పించాలి

2) అవుట్సోర్సింగ్ ఉద్యోగులకు మినిమం సాలరీ 26,000 ఉండాలి.

3) కాళీ పోస్టులను భర్తీ చేసి ఇంటర్నల్ ఉద్యోగు లను మాత్రమే నింపాలి.



# ప్రత్తి వరి పంటలలో ప్రస్తుతం చేపట్టవలసిన యాజమాన్య పద్ధతులు

**డా. రాజు సస్య రక్షణ శాస్త్రవేత్త**

**వరంగల్ జిల్లా జై భీమ్ న్యూస్**

కృషి విజ్ఞాన కేంద్రం, మామునూరు వ్యవసాయ శాస్త్రవేత్తలు ఐనవోలు మండలంలోని సింగారం, ఒంటిమామిడిపల్లి గ్రామాలలో ప్రత్తి పంటలలో క్షేత్ర స్థాయి సందర్శనలు నిర్వించారు. మే చివరి వారంలో, జూన్ మొదటి వారంలో విత్తుకున్న ప్రత్తి పంటలు ప్రస్తుతం 30 నుండి 45 రోజుల వయస్సులో ఉన్నాయి. ఈ పంటలలో డా. రాజు సస్య రక్షణ శాస్త్రవేత్త తామర పురుగులు, పచ్చ దోమ, పెనుబంక మరియు గోధుమ రంగు ముక్కు పురుగు ఉధృతి గమనించడం జరిగింది. వీటి నివారణకు రైతులు పంట తొలి దశ నుండే సమగ్ర సస్య రక్షణ చర్యలు పాటించాలని సూచించారు. తామర పురుగుల నియంత్రణకు ఎకరాకు 10 చొప్పున నీలి రంగు జిగురు అత్తలు అమర్చుకోవాలి సూచించారు. అలాగే వేప నూనె 1500 పీపీఎంను 5 మి.లీ. లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలని సూచించారు. రసం పీల్చే పురుగుల నివారణకు ఫిప్రోనిల్ 5 ఎస్.సి ఏ 1.5 మి.లీ/లీటర్ లేదా ఇమిడాక్లోప్రిడ్ 17.8 %వా% ఏ 0.3 మి.లీ/లీటర్ లేదా థయామెథాక్సామ్ 25 డబ్ల్యూజి ఏ 0.25 గ్రాములు/లీటర్ లేదా అసిటామిప్రిడ్ 20 ఎస్.పి ఏ 0.3 గ్రాములు/లీటర్ పిచికారి చేయవలసిందిగా సూచించారు. అలాగే గోధుమ రంగు ముక్కు పురుగు నియంత్రణకు క్లోర్పైరిఫాస్ 20 ఈసీ 2.5 మి.లీ/లీటర్ లేదా క్వినాల్ఫాస్ 25 ఈసి 2 మి.లీ/లీటర్ పిచికారి చేయవలసిందిగా సూచించారు. అలాగే పంట చుట్టూ కలుపు మొక్కలు లేకుండా చూడాలని మోతాదు ప్రకారమే యూరియా, ఇతర ఎరువులు వాడాలని అధికంగా వాడడం వలన రసం పీల్చే పురుగు ఉధృతి పెరుగుతుందని తెలిపారు. అలాగే 18-25 రోజుల వయస్సు వరి నారు మడుల్లో ఎకరానికి సరిపోయే వరినారుకు 400 గ్రాముల కార్బోఫ్యూరన్ 3%స్త్ర% గుళికలు వేసుకోవాల్సిందిగా తెలిపారు, దీని వలన ప్రధాన పొలంలో 15 -20 రోజుల వరకు కాండం తొలుచు పురుగు ఉధృతిని తట్టుకుంటుంది. ఒకవేళ ఇనుప ధాతు లోపాన్ని గమనిస్తే నివారించేందుకు 0.5% ఫెరస్ సల్ఫేట్ (5 గ్రాములు లేదా లీటరు) స్ప్రే చేయాలి. అలాగే నారు ఎదుగుదల సరిగా లేకుంటే తక్కువ మోతాదులో నత్రజని (యూరియా) 4 కిలోలు/సెం.ఎం.పెర ఎకరం వరుసగా రెండు విడతల్లో వేయాలని సూచించారు.



# వర్కింగ్ జర్నలిస్టుల చట్టాన్ని పునరుద్ధరించాలి







**టీయూడబ్ల్యూజే (ఐజేయూ) నాయకులు దాసరి క్రిష్ణారెడ్డి, గాడిపెల్లి మధు**

**కార్మిక సంఘాల సార్వత్రిక సమ్మెకు టీయూడబ్ల్యూజే (ఐజేయూ) సంఘీభావం**

**హనుమకొండలో ర్యాలీ, కలెక్టరేట్ ఎదుట జర్నలిస్టుల ధర్నా**

**హన్మకొండ జిల్లా జై భీమ్ న్యూస్**

కేంద్ర ప్రభుత్వం తీసుకు వచ్చిన కార్మిక నల్ల చట్టాలను ఎత్తివేయాలని, దేశంలో వర్కింగ్ జర్నలిస్టుల చట్టాన్ని పునరుద్ధరించాలని ఐజేయూ జాతీయ నాయకులు దాసరి క్రిష్ణారెడ్డి, టీయూడబ్ల్యూజే రాష్ట్ర ఉపాధ్యక్షులు గాడిపెల్లి మధు డిమాండ్ చేశారు. బుధవారం దేశవ్యాప్తంగా కేంద్ర కార్మిక సంఘాలు ఇచ్చిన సమ్మె పిలుపునకు టీయూడబ్ల్యూజే (ఐజేయూ) నాయకులు సంపూర్ణ మద్దతు తెలుపుతూ హనుమకొండలో జాతీయ కార్మిక సంఘాలు నిర్వహించిన ర్యాలీలో పాల్గొన్నారు. స్థానిక ఏకశిలా పార్క్ నుండి ప్రారంభమైన ఈ ర్యాలీ జిల్లా కలెక్టర్ కార్యాలయం వరకు చేరుకున్న అనంతరం కలెక్టరేట్ ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా దాసరి క్రిష్ణారెడ్డి, గాడిపెల్లి మధు మాట్లాడుతూ వర్కింగ్ జర్నలిస్టుల చట్టం, వేతన చెల్లింపుల చట్టాలతో పాటు 44 చట్టాలను రద్దు చేసిన కేంద్ర ప్రభుత్వ వైఖరికి నిరసనగా కార్మిక సంఘాలు చేస్తున్న ఆందోళనకు మద్దతు ఇస్తున్నట్లు తెలియజేశారు. జర్నలిస్టులకున్న వర్కింగ్ జర్నలిస్టుల చట్టం, వేతన చెల్లింపు చట్టాల పునరుద్ధరణతో జర్నలిస్టు వృత్తి ప్రమాణాలను కాపాడుకునేందుకు కేంద్రం తక్షణమే వర్కింగ్ జర్నలిస్టుల చట్టాన్ని పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వం తీసుకుని వచ్చిన నల్ల చట్టాలను ఎత్తివేసే వరకు జర్నలిస్టులు ఐక్యంగా పోరాడాలని అన్నారు. ఈ ర్యాలీ, ధర్నాలో టీయూడబ్ల్యూజే (ఐజేయూ) జిల్లా ప్రధాన కార్యదర్శి తోట సుధాకర్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కంకనాల సంతోష్, జిల్లా ఉపాధ్యక్షులు, ప్రెస్ క్లబ్ సహాయ కార్యదర్శి డాక్టర్ పొడిశెట్టి విష్ణు వర్ధన్, నాయకులు బండి పర్వతాలు, ఎండి ఉస్మాన్ పాషా, రాజు తదితరులు పాల్గొన్నారు.

# మల్లికాంబలో మంత్రి సీతక్క జన్మదిన వేడుకలు

**కేక్ కట్ చేసి అన్నదానం పండ్ల పంపిణీ**

**హన్మకొండ జిల్లా జై భీమ్ న్యూస్**

బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి, రాష్ట్ర పంచాయతీరాజ్ స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క జన్మదిన వేడుకలను బుధవారం హనుమకొండ బాలసముద్రంలోని మల్లికాంబ మనోవికాస కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. సీతక్క ఉద్యమ సహచరులు కంకణాల విజయ సంతోష్ దంపతుల ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ జన్మదిన వేడుకలకు గ్రేటర్ వరంగల్ ప్రెస్ క్లబ్ అధ్యక్షులు వేముల నాగరాజు ప్రధాన కార్యదర్శి బొల్లారపు సదయ్య ముఖ్య అతిథులుగా సీనియర్ జర్నలిస్ట్ ఐజేయు నాయకులు దాసరి కృష్ణారెడ్డి, రాష్ట్ర నాయకులు వల్లాల వెంకటరమణ విశిష్ట అతిథిగా హాజరైనారు. ఈ సందర్భంగా కేంద్రంలో కేక్ కట్ చేసి విద్యార్థులకు పంపిణీ చేశారు. అనంతరం విద్యార్థులకు అన్నదానం, చేసి పండ్లు అందజేశారు. ఈ సందర్భంగా అతిథులు మాట్లాడుతూ సీతక్క ఉద్యమ ప్రస్థానం, రాజకీయ ప్రస్థానం, ప్రజాసేవ, కరోనా కాలంలో ఏజెన్సీ ప్రజలను ఆదుకున్న తీరును తదితర అంశాలను వివరించారు. ఉద్యమంలో నాడు అడవిలో ఆయుధం పట్టుకొని ముందుండి నడిచి పేదల కోసం భూస్వాములు పై పోరాడిన సీతక్క ప్రస్తుతం రాజ్యాంగబద్ధంగా పదవులు పొంది ప్రజల మద్దతుతో మంత్రిగా ఎదిగి ప్రజాసేవకు అంకితమయ్యారని కొనియాడారు. రానున్న రోజుల్లో సీతక్క మరిన్ని మంచి శిఖరాలు అధిరోహించాలని పేదల పక్షాన పోరాడుతూ ఉండాలని వారి అభివృద్ధి సంక్షేమానికి నిరంతరం సాధించాలని ఆకాంక్షించారు. సీతక్క ఉద్యమ కాలంలో పోరాటంతో పాటు కరోనా మహమ్మారి మీద కూడా అలుపెరుగని పోరాటం చేసిందన్నారు. ఆ కాలంలో మారుమూల గిరిజన గుడాలకు తన స్వహస్తాలతో మోసుకెళ్లి దాన్యం వస్తువులు అందించిందని గుర్తుచేశారు. ఆ సేవే ఆమెను మంత్రిని చేసిందని అన్నారు రానున్న రోజుల్లో మరిన్ని మంచి కార్యక్రమాలతో ప్రజల మధ్య నిలవాలి అన్నారు. ఈ సందర్భంగా కార్యక్రమం నిర్వాహకులు కంకణాల విజయ సంతోషం దంపతులు మాట్లాడుతూ సీతక్క ఉద్యమ కాలం నుంచి ఇప్పటివరకు ఒకే రకమైన మనస్తత్వంతో లక్ష్యసాధన ధ్యేయంగా ముందుకు సాగుతూ ప్రజల మన్ననలు సీతక్క పొందుతున్నారని అన్నారు. అనునిత్యం పేదలు పీడిత వర్గాల గురించే సీతక్క ఆలోచిస్తుందన్నారు. తను ఎన్ని పదవులు అధిరోహించిన నాటి నుంచి నేటి వరకు ప్రజల కోసం అహర్నిశలు శ్రమిస్తుందని, తనతో నడిచిన ఏ ఒక్కరిని మరిచిపోకుండా పేరుపేరునా గుర్తుంచుకుంటుందని తెలిపారు ప్రతి ఒక్కరికి ఆపద కాలంలో ఆదుకునేందుకు శక్తి వంచన లేకుండా కృషి చేస్తుందన్నారు రానున్న రోజుల్లో మరిన్ని మంచి అవకాశాలు సీతక్కకు రావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో టీయూడబ్ల్యూజే ఐజేయు హనుమకొండ జిల్లా ప్రధాన కార్యదర్శి తోట సుధాకర్, ఉపాధ్యక్షులు ఊటుకూరు సాయిరాం, విజయ సంతోష్ కుటుంబ సభ్యులు సిహెచ్ కృష్ణ, సృజన, కే.శ్రీజిత, చిన్నారి తక్ష్వీ, మల్లికాంబ మనోవికాస కేంద్రం నిర్వాహకురాలు రామలీల తదితరులు పాల్గొన్నారు.



# కడపునొప్పితో యువకుడి ఆత్మహత్య

**ఆదిలాబాద్,జూలై9(జై భీమ్ న్యూస్):**

దండేపల్లి మండలం వందూరుగూడ గ్రామానికి చెందిన యువకుడు కోవ మహేందర్ (19) గడ్డి మందు తాగి ఆత్మహత్య చేసుకున్నట్లు పోలీసులు తెలిపారు. కుటుంబ సభ్యులు, పోలీసుల కథనం ప్రకారం వివరాలిలా ఉన్నాయి. కోవ మహేందర్ కూలి పని చేసుకుంటూ మద్యానికి అలవాటు పడ్డాడు. గత కొద్ది రోజుల నుండి కడుపు నొప్పి రావడంతో ఆర్ఎంపీ వైద్యుల వద్ద వైద్య చికిత్సలు చేయించుకొని మందులు వాడుతున్నాడు. ఈ నెల 5న కడుపు నొప్పి అధికం కావడంతో మందులు తీసుకువస్తానని దండేపల్లికి వెళ్లాడు. మధ్యాహ్న సమయంలో దండేపల్లికి సమీపంలోగల వాగు వద్ద గడ్డి మందు తాగి స్నేహితునికి ఫోన్ చేశాడు. విషయంను కుటుంబ సభ్యులకు తెలపడంతో వెంటనే లక్షెట్టిపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఆరోగ్య పరిస్థితి విషమంగా ఉండడంతో కరీంనగర్ ఆసుపత్రికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ మంగళవారం రాత్రి మృతి చెందాడు. మృతుని సోదరుడు కోవ లక్ష్మణ్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు జరుపుతున్నట్లు తెలిపారు.

# గవర్నర్ విష్ణు దేవ్ వర్మ చేతుల మీదుగా డాక్టరేట్ పట్టా అందుకున్న వడ్డేపల్లి మధు



**హన్మకొండ జిల్లా జై భీమ్ న్యూస్**

కాకతీయ యూనివర్సిటీ 23వ స్నాతకోత్సవాన్ని ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా తెలంగాణ రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ హాజరయ్యారు. కాకతీయ యూనివర్సిటీలో పిహెచ్డి పూర్తిచేసిన అభ్యర్థులకు తన చేతుల మీదుగా పీహెచ్డీ డాక్టరేట్ పట్టాను అందజేశారు. డాక్టర్ వడ్డేపల్లి మధు గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ, కాకతీయ యూనివర్సిటీ ఉపకులపతి ప్రొఫెసర్ కర్నేటి ప్రతాపరెడ్డి చేతుల మీదుగా తన డాక్టరేట్ పట్టాను అందుకున్నారు. సింగరాజు పల్లి గ్రామం దామెర మండలం హనుమకొండ జిల్లాకు చెందిన వోడ్డేపల్లి బుచ్చమ్మ సదయ్య దంపతులకు మూడవ సంతానంగా మధు జన్మించారు. చిన్నతనం నుంచి కష్టపడి చదివే మనస్తత్వం కలవారు. సాధారణ మధ్య తరగతి కుటుంబానికి చెందిన మధు చిన్నతనం నుంచి అనేక ఒడిదొడుకులను, ఆర్థిక సమస్యలను ఎదుర్కొని వ్యవసాయ పనుల్లో తల్లిదండ్రులకు సహాయం చేస్తూ, తన పదవ తరగతిని జడ్పీహెచ్ఎస్ దామెరలో డిస్టింక్షన్ లో పాసయ్యారు. డిగ్రీ బీకాం లాల్ బహదూర్ కళాశాలలో పూర్తి చేశారు. పీజీ, పీహెచ్డీ కాకతీయ యూనివర్సిటీలో పూర్తి చేశారు. పర్ఫామెన్స్ ఆఫ్ కన్స్యూమర్ కౌన్సిల్స్ ఎ స్టడీ ఆఫ్ వరంగల్ డిస్ట్రిక్ట్ అనే అంశం మీద తన పరిశోధన కామర్స్ విభాగం ప్రొఫెసర్ కూనాటి రాజిరెడ్డి ఆధ్వర్యంలో పూర్తి చేశారు. ఒకవైపు తన ఉన్నత చదువును అభ్యసిస్తూనే మరోవైపు బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి ఎంఆర్పిఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ నాయకత్వంలో ఎస్సీలో ఏబిసిడి వర్గీకరణ కోసం జరిగే పోరాటంలో కాకతీయ యూనివర్సిటీ ఇన్చార్జిగా క్రియాశీలంగా పనిచేస్తున్నారు. విద్యార్థుల సమస్యలపై, కాకతీయ యూనివర్సిటీ సమస్యలపై అనునిత్యం పోరాటం చేస్తున్నారు. ఈరోజు గవర్నర్ విష్ణు దేవ్ వర్మ చేతుల మీదుగా డాక్టరేట్ పట్టాను అందుకున్నారు. ఈ సందర్భంగా మధు మాట్లాడుతూ నా కుటుంబ సభ్యుల ప్రోత్సాహం ముఖ్యంగా మా తల్లిదండ్రుల సహాయ సహకారాలతోటే నేను పిహెచ్డి పూర్తి చేశాను అని అన్నారు. ప్రతి ఒక్కరు తమ జీవితంలో ఉన్నత లక్ష్యాన్ని నిర్దేశించి ఆ లక్ష్యాన్ని చేరుకోవడానికి నిరంతరం ప్రయత్నం చేస్తే తప్పకుండా విజయం సాధిస్తారని అన్నారు. పీహెచ్డీ డాక్టరేట్ పట్టాను తీసుకున్న డాక్టర్ మధును, కాకతీయ యూనివర్సిటీ ఉపకులపతి ప్రొఫెసర్ కర్నెటి ప్రతాపరెడ్డి, రిజిస్ట్రార్ ప్రొఫెసర్ వల్లూరి రామచంద్రం, కాకతీయ యూనివర్సిటీ కాలేజీ ప్రిన్సిపల్ ప్రొఫెసర్ తాళ్లపెల్లి మనోహర్ సార్, కాకతీయ యూనివర్సిటీ కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామినేషన్స్ ప్రొఫెసర్ కట్ల రాజేందర్, కాకతీయ యూనివర్సిటీ హాస్టల్స్ డైరెక్టర్ ఎల్.పి రాజ్ కుమార్, ప్రొఫెసర్ వరలక్ష్మి, ప్రొఫెసర్ నరసింహ చారి, కాకతీయ యూనివర్సిటీ నాలుగో తరగతి ఉద్యోగులు, విద్యార్థి సంఘాల నాయకులు విద్యార్థులు అభినందనలు తెలియజేస్తూ అభినందించారు.

# అసిస్టెంట్ మోటార్ వెహికిల్ ఇన్స్పెక్టర్ల పాసింగ్ అవుట్ పరేడ్ ఘనంగా నిర్వహణ





**హైద్రాబాద్ జై భీమ్ న్యూస్**

రాజా బహద్దూర్ వెంకటరామిరెడ్డి తెలంగాణ పోలీస్ అకాడమీలో ఈ రోజు ఉదయం 10 గంటలకు 3వ బ్యాచ్కు చెందిన 96 మంది అసిస్టెంట్ మోటార్ వెహికిల్ ఇన్స్పెక్టర్ల (ఎఎంవిఐఎస్) పాసింగ్ అవుట్ పరేడ్ ఘనంగా జరిగింది. ఈ నాలుగు నెలల శిక్షణా కార్యక్రమం ముగింపు వేడుకకు ముఖ్య అతిథిగా రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ హాజరయ్యారు శిక్షణార్థుల గౌరవ వందనం స్వీకరించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ తెలంగాణలో ప్రజా పాలనకు ప్రాధాన్యం ఇస్తూ గత 18 నెలల కాలంలో రవాణా శాఖలో అనేక మార్పులు చేపట్టాం. గతంలో ఒక నెలపాటు మాత్రమే ఉండే శిక్షణను ఇప్పుడు నాలుగు నెలలుగా విస్తరించడం, ఉద్యోగులకు మరింత నైపుణ్యం అందించేందుకు చేపట్టిన కీలక అడుగు అని తెలిపారు. మోటార్ వెహికిల్ ఇన్స్పెక్టర్లపై ప్రజలకు నమ్మకం పెరిగే విధంగా, రోడ్డు ప్రమాద మరణాల రేటు తగ్గించేందుకు వీరు కృషి చేయాలని మంత్రి సూచించారు. ప్రపంచంలో విలువైనది ప్రాణం. దాన్ని కాపాడడమే గొప్ప సేవ అన్నారు. నూతన సాంకేతికత, ఎలక్ట్రిక్ వెహికల్స్ వాడకం, కాలుష్య నియంత్రణ వంటి విభాగాల్లో అధికారులు ప్రావీణ్యం సాధించాలని పేర్కొన్నారు. ఈ శిక్షణా కార్యక్రమం ద్వారా తెలంగాణ రవాణా శాఖ దేశానికి రోల్ మోడల్గా నిలవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో శిక్షణ పొందిన అభ్యర్థులలో ప్రతిభ కనబరిచిన నేహా, మహమ్మద్ రఫీ, నబితలకు మంత్రి పొన్నం ప్రభాకర్ అవార్డులను బహుకరించారు. కోర్సు డైరెక్టర్ శ్రీనివాసరెడ్డి స్వాగత ప్రసంగం ద్వారా ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, అకాడమీ డైరెక్టర్ అభిలాష బిస్త్ ఐపీఎస్, స్పెషల్ చీఫ్ సెక్రెటరీ ట్రాన్స్పోర్ట్, ఆర్ అండ్ బి డిపార్టుమెంటు వికాస్ రాజ్ ఐఏఎస్, ట్రాన్స్పోర్ట్ కమీషనర్ కె. సురేంద్ర మోహన్ ఐఏఎస్, జాయింట్ డైరెక్టర్ మురళీధర్, డిప్యూటీ డైరెక్టర్లు వెంకటేశ్వర్లు, శ్రీదేవి, కోర్స్ డైరెక్టర్ ఏడి వి. శ్రీనివాస రెడ్డి, రవాణా శాఖ జాయింట్ కమిషనర్స్ సి. రమేష్, యం.చంద్రశేఖర్ గౌడ్, డి.టి.ఓ కోర్స్ కో ఆర్డినేటర్ ఎమ్. రఘునందన్ గౌడ్, డి ఎస్ పి ఎన్ రామ రావు మరియు అకాడమీ సిబ్బంది, రవాణా శాఖ సిబ్బంది పాల్గొని ఈ వేడుకను విజయవంతంగా నిర్వహించారు.

# ఉర్సుగుట్ట మర్డర్ కేసులో ఇద్దరు నిందితులకు 10 సంవత్సరాల కఠిన కారాగారా శిక్ష జరిమానా



**వరంగల్ జై భీమ్ క్రైమ్ న్యూస్**

2022 సంవత్సరంలో మిల్స్ కాలనీ పోలీస్ స్టేషన్ పరిధిలో గల ఉర్సుగుట్ట సమీపంలో మహాలక్ష్మి బేకరీ వద్ద అర్ధరాత్రి సమయంలో నిందితులు మూత్ర విసర్జన చేస్తుండగా వారించినందుకు వనం రాకేష్ అనే వ్యక్తిని హతమార్చి, మరుపట్ల నిఖిల్ అనే వ్యక్తిపై హత్యాయత్న ప్రయత్నం చేసిన శివనగర్ కు చెందిన గాడుదల రాజేష్, జున్ను హరికృష్ణ అలియాస్ బంటి అనే నిందితులకు బుధవారం వరంగల్ జిల్లా కోర్ట్ జడ్జి నిర్మల గీతాంబ నిందితులిద్దరికీ 10 సంవత్సరాల కఠిన కారగార శిక్ష, ఒక్కొక్కరికి 15వేల రూపాయల చొప్పున జరిమానా విధించారు. ఇట్టి కేసును అప్పటి ఇన్స్పెక్టర్ ముస్క శ్రీనివాస్ కేసు నమోదు చేసి,దర్యాప్తు జరిపి నిందితులపై ఛార్జ్ షీట్ కోర్టులో ఫైల్ చేయగా, పబ్లిక్ ప్రాసిక్యూటర్ సిరబోయిన శ్రీనివాస్ కేసును వాదించగా ప్రస్తుత ఇన్స్పెక్టర్ బొల్లం రమేష్ సమక్షంలో కోర్టు లైజన్ ఆఫీసర్ కంతేటి హరికృష్ణ, కోర్ట్ కానిస్టేబుల్ దౌడు. ప్రతాప్ ప్రాసెస్ సర్వర్ డి సదానందం సాక్షులను కోర్టులో ప్రవేశపెట్టినారు. నిందితులిద్దరికీ శిక్ష పడటంలో ప్రతిభ కనబరిచిన వారికి ఉన్నతాధికారులు అభినందించినారు.

## హైదరాబాద్‌లోని టీ హబ్ ను సందర్శించిన కేయూ వైస్ ఛాన్సలర్




**హన్మకొండ జిల్లా జై భీమ్ న్యూస్**

కాకతీయ యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ ఆచార్య కె. ప్రతాప్ రెడ్డి, విశ్వవిద్యాలయ రూసా నోడల్ ఆఫీసర్ ఆచార్య ఆర్. మల్లికార్జున రెడ్డి హైదరాబాద్‌లోని టీ హబ్ కార్యాలయాన్ని సందర్శించి, విశ్వవిద్యాలయం తరపున అవగాహనా ఒప్పందానికి సంబంధించిన విధివిధానాలపై చర్చించారు. ఈ సందర్శన సందర్భంగా టీ హబ్ లో అందుబాటులో ఉన్న వసతులు, వనరులు, సదుపాయాలను పరిశీలించారు. ఈ వనరులు కాకతీయ విశ్వవిద్యాలయ కే హబ్ అభివృద్ధికి ఎలా ఉపయోగపడతాయో, అలాగే రెండు పక్షాల బాధ్యతలు, అంకూర్ సంస్థలకు కావలసిన సదుపాయాలపై కూడా సమగ్రమైన చర్చ జరిపారు. ఈ కార్యక్రమంలో టీ హబ్ చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ కవికృత్, టి - హబ్ వైస్ ప్రెసిడెంట్ శ్రీనివాస్ తాలుక్ పాల్గొని, కే హబ్ అభివృద్ధికి టి - హాబ్ తరపున పూర్తి సహకారం అందిస్తామని వెల్లడించారు. తెలంగాణా రాష్ట్ర ఐటీ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు చొరవతో కాకతీయ విశ్వవిద్యాలయం కే - హాబ్ ను వరంగల్ వంటి టైర్ 2 పట్టణాల్లో తెలంగాణాలో ఒక మోడల్‌గా తీర్చిదిద్దేందుకు ఈ అవగాహనా ఒప్పందం ముందుకు తీసుకువెళ్లబోతుందని వైస్ ఛాన్సలర్ ఆచార్య కె. ప్రతాప్ రెడ్డి తెలిపారు. ఈ ఒప్పందం అమలు అయిన వెంటనే కాకతీయ విశ్వవిద్యాలయంలో ఇన్నోవేషన్, స్టార్ట్-అప్స్‌కు మంచి ప్రోత్సాహం లభిస్తుందని ఆయన తెలిపారు.

## ఎస్సీల భూములను కబ్జా చేసి లాభాలు పొందుతున్న సికేఎం కాలేజీ యజమాన్యం




**జై భీమ్, జై భీమ్ న్యూస్**

వరంగల్ దేశాయిపేట గ్రామంలో సి కే ఎం కాలేజ్ ముందు గ్రౌండ్ నాలుగున్నర ఎకరాలు ఉంది దాని పక్కన రెండు ఎకరాలు ప్రభుత్వం నుండి మాదిగ హక్కుల సంక్షేమ సంఘం ద్వారా కాలేజీలో ఉండగా ఆ భూమి ఎస్సీలకు సంబంధించిన భూమిగా కలెక్టర్ ఉత్తర్వులతో ఎమ్మార్వో ద్వారా సర్వే చేపించి వరంగల్ గ్రేటర్ మున్సిపల్ కార్పొరేషన్ కు ఆధీనంలోకి మార్చారు ఆ భూమి సర్వే నెంబర్ 308/2, ఈ సర్వే నెంబర్లలో మొత్తం 8 ఎకరాల 20 కుంటలు ఉండేది ప్రస్తుతం ఇప్పుడు ఉన్నది ఆరు ఎకరాలు స్పోర్ట్స్ ఆటలు షటిల్ కు రెండు ఎకరాలు గ్రౌండ్ కు నాలుగెకరాలు ప్రభుత్వం ఆధీనంలో చేసుకున్నది ఈ గ్రౌండ్లో ఎలాంటి బయటి వ్యక్తులు ప్రోగ్రాములు స్పోర్ట్స్ ఫంక్షన్లు చేసుకున్న మున్సిపల్ పర్మిషన్ తీసుకొని ప్రోగ్రామ్స్ జరుపుకోవాలి కానీ సి కే ఎమ్ కాలేజ్ మేనేజ్మెంట్ గ్రౌండ్లో ఏ ప్రోగ్రాం జరిగిన ఆ డబ్బులు సికేఎం కాలేజీ యజమాన్యం తీసుకుంటూ పెత్తనం చెల్లాయిస్తున్నారు ప్రభుత్వ గ్రౌండ్లో జరిగే ప్రోగ్రామ్స్ ప్రతిదీ ప్రభుత్వానికి చెందాల్సిన డబ్బులు లూటీ చేస్తూ ప్రభుత్వాన్ని మోసగిస్తున్నారు దీనిపై వెంటనే గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కమిషనర్ వెంటనే సమగ్ర విచారణ జరిపి గ్రౌండ్ ను ప్రభుత్వ ఆధీనంలో తీసుకోవాలని తెలియజేస్తున్నాం.

## కరీంనగర్‌లో మహిళ మెడలోని పుస్తెలతాడు చోరీ

**కరీంనగర్ జిల్లా జై భీమ్ న్యూస్**

కరీంనగర్ పట్టణంలోని మారుతి నగర్‌లో బుధవారం ఉదయం మహిళపై దుండగులు దాడి చేసి మెడలోని పుస్తెలతాడును అపహరించారు. బాధితురాలు స్వరూప ఇచ్చిన సమాచారం ప్రకారం, గుర్తు తెలియని వ్యక్తి ఆమెను బెదిరించి బలవంతంగా పుస్తెలతాడును తీసుకెళ్లినట్లు వెల్లడించారు. స్వరూప ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసిన పోలీసులు, ప్రాంతంలోని సీసీటీవీ ఫుటేజ్‌ను పరిశీలిస్తూ దర్యాప్తు చేపట్టారు. సంఘటనపై పూర్తి వివరాలు ఇంకా తెలియాల్సి ఉంది. పోలీసులు నిందితుడి కోసం గాలింపు చర్యలు ముమ్మరం చేశారు.



జై భీమ్ తెలుగు దినపత్రిక POWER OF PEOPLE

## కేసీఆర్, జగన్ అనుంబంధంతో తెలంగాణకు నష్టం

**సీఎం రేవంత్ రెడ్డి**

**హైద్రాబాద్ జై భీమ్ న్యూస్**

కేసీఆర్, జగన్ అనుంబంధంతో తెలంగాణకు నష్టం: సీఎం రేవంత్ బీఆర్ఎస్ అధినేత కేసీఆర్, వైసీపీ అధ్యక్షుడు వైఎస్ జగన్ అనుంబంధంతో తెలంగాణకు తీరని నష్టం జరిగిందని సీఎం రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. రాష్ట్రానికి నష్టం జరగకుండా ఇద్దరి మధ్యే అనుబంధం పెంచుకుంటే తమకు ఎలాంటి అభ్యంతరం లేదన్నారు. బేసిన్లు లేవు.. భేషజాల్లేవు.. గోదావరిలో 3వేల టీఎంసీలు సముద్రంలో కలుస్తున్నాయి” అని గతంలో కేసీఆర్ అన్నారని సీఎం గుర్తు చేశారు. జగన్‌కు సూచనలతో పాటు టెండర్లు, జీవోలు ఇచ్చేలా కేసీఆర్ సహకరించారని మండిపడ్డారు.

## హాసన్ పర్తి మండలంలో బిఆర్ఎస్ పార్టీ గెలుపుకై అహర్నిశలు శ్రమిద్దాం

**బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు బండి రజిని కుమార్**



**హన్మకొండ జిల్లా (హాసన్ పర్తి) జై భీమ్ న్యూస్**

వర్ధన్నపేట నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ ఇంఛార్జి పెద్దలు మాజీ మంత్రి వర్యులు ఎర్రబెల్లి దయాకరరావు ఆదేశాల మేరకు హసన్ పర్తి మండల అధ్యక్షుడు డా. బండి రజినికుమార్ అధ్యక్షతన హసన్ పర్తి మండలంలోని జయగిరి, పెంబర్తి, గంటూర్ పల్లి గ్రామల బిఆర్ఎస్ పార్టీ కుటుంబ సభ్యులతో రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో గులాబీ జెండా ఎగరాడమే లక్ష్యంగా కార్యకర్తలు పనిచేయాలని పార్టీకి విధేయుడిగా పార్టీ కష్టకాలంలో పని చేసిన నాయకులను ఎంపీటీసీలుగా సర్పంచ్ లుగా గెలిపించాలని హాసన్ పర్తి మండల ఇంచార్జి కందుకూరి చంద్ర మోహన్, ఇంఛార్జిలు, ఎల్లవుల కుమార్ యాదవ్, విక్టరీ బాబు, చింతల లక్ష్మణ్ యాదవ్, పేసరూ శరత్ రెడ్డి, బొమ్మగాని వెంకటేష్ గౌడ్, బట్టు రాకేష్ యాదవ్, మేకల భగవాన్ రెడ్డి, ఇతర పెద్దలు బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలకు దిశానిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో జయగిరి గ్రామ శాఖ అధ్యక్షుడు పంజాల కుమారస్వామి, బొల్లెవెయిన రాజు, మాజీ ఎంపీటీసీ చంద్రకుమార్, గ్రామ ఉపాధ్యక్షులు బిక్షపతి, గ్రామ ప్రధాన కార్యదర్శి అశోక్, పెంబర్తి గ్రామ అధ్యక్షుడు కొయ్యడా గోపి, గంటూర్ పల్లి అధ్యక్షుడు జన్నోజు రవీంద్ర చారి, ముఖ్యనాయకులు మాజీ సర్పంచ్ ఊట్కూరి సారయ్య, మాజీ సర్పంచ్ మల్లారెడ్డి, బుచ్చిరెడ్డి, మహేందర్ రెడ్డి, సమ్మిరెడ్డి, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## శిక్షణ కార్యక్రమంలో హాజరైన ఉద్యోగులు



**హన్మకొండ జిల్లా జై భీమ్ న్యూస్**

హైదరాబాద్‌లోని మర్రి చెన్నారెడ్డి మానవ వనరుల అభివృద్ధి కేంద్రంలో జూలై 7, 8, 9 తేదీలలో నిర్వహించిన మూడు రోజుల ఈ-ఆఫీస్ మేనేజ్‌మెంట్ శిక్షణ కార్యక్రమంలో విశ్వవిద్యాలయ ఆడిట్ విభాగానికి చెందిన సీనియర్ అసిస్టెంట్ ఎన్. కిరణ్ కుమార్, యూనివర్సిటీ ఆర్ట్స్ అండ్ సైన్స్ కాలేజీకి చెందిన జూనియర్ అసిస్టెంట్ ఎం. రాజేష్, అడ్మినిస్ట్రేషన్ విభాగానికి చెందిన పి. బాలాజీ, ఖమ్మం విశ్వవిద్యాలయ పీజీ కాలేజీకి చెందిన జే. వేణుగోపాల్ పాల్గొన్నారు. ఈ శిక్షణలో నోటింగ్, డ్రాఫ్టింగ్, ఎంఎస్ వర్డ్ బేసిక్స్, ఈ-ఆఫీస్ మేనేజ్‌మెంట్ వంటి అంశాలపై విస్తృతంగా అవగాహన పొందారు. అలాగే, మూడు రోజుల శిక్షణా కాలంలో రోజువారి కార్యాలయ వ్యవహారాల్లో ప్రావీణ్యం, పనితీరులో మెరుగుదల వంటి అంశాలు నేర్చుకున్నారు. ఈ శిక్షణలో పాల్గొన్న వారిని, విశ్వవిద్యాలయ వైస్ చాన్సలర్ ఆచార్య కె. ప్రతాప్ రెడ్డి, రిజిస్ట్రార్ ఆచార్య వి. రామచంద్రం, బోధన, బోధనేతర సిబ్బంది అభినందించారు.

# జమ్మికుంటలో గంజాయి ముఠా అరెస్ట్




**పోలీసుల అదుపులోకి నలుగురు యువకులు**
**గంజాయి విలువ రూ.3.75 లక్షలు**
**పోలీసుల దాడి విజయవంతం**
**వివరాలు వెల్లడించిన ఏసీపీ మాధవి**

**కరీంనగర్ జిల్లా, జై భీమ్ న్యూస్**

మత్తు మాయలో యువతను పడేస్తున్న గంజాయి ముఠాను జమ్మికుంట పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. కరీంనగర్ జిల్లా జమ్మికుంట పట్టణంలోని ఎఫ్.సి.ఐ గోడౌన్ సమీపంలో మంగళవారం సాయంత్రం నిర్వహించిన ఆకస్మిక తనఖాలో నలుగురు వ్యక్తులు పట్టుబడ్డారు. వారి వద్ద నుండి మొత్తం 15 కిలోల గంజాయి, నాలుగు మొబైల్ ఫోన్లు, రెండు బైక్‌లు స్వాధీనం చేసుకున్నారు. స్వాధీనం చేసిన గంజాయి విలువ సుమారు రూ.3.75 లక్షలు ఉంటుందని పోలీసులు అంచనా వేశారు. పోలీసులకు నమ్మదగిన సమాచారం అందడంతో సాయంత్రం 5.30 గంటల ప్రాంతంలో గస్తీ చేపట్టారు. అనుమానాస్పదంగా రెండు బైక్‌లపై వచ్చిన నలుగురు వ్యక్తులు పారిపోవడానికి యత్నించగా వారిని అదుపులోకి తీసుకుని పరిశీలించగా గంజాయి ఉన్నట్టు నిర్ధారణ అయింది. విచారణలో బయటపడ్డ నిజాలు వీరు గత ఆరు నెలలుగా గంజాయిని పెద్ద మొత్తంలో కొనుగోలు చేసి చిన్న ప్యాకెట్లుగా తయారు చేసి యువతకు అధిక ధరలకు విక్రయిస్తున్నట్లు పోలీసులు తెలిపారు. అంతేకాకుండా, ఆంధ్రప్రదేశ్ నుండి గంజాయి తీసుకువచ్చి ఇక్కడ విక్రయిస్తున్నారని కూడా విచారణలో వెల్లడైంది. నిందితుల వివరాలు మోహమ్మద్ అఫ్రీద్ (23), భీమ్ పల్లి (1.4 కిలోలు గంజాయి రూ.35,000), పాశం తరుణ్ (24) వావిలాలపల్లి (5.055 కిలోలు %-% రూ.1,26,375), జనగాం శశి ప్రీతం (24) %-% తీగలగుట్టపల్లి (6.380 కిలోలు %-% రూ.1,59,500), బండి పూర్ణచందర్ కుమార్ (23) %-% కిసాన్ నగర్ (2.165 కిలోలు %-% రూ.54,125) మొత్తంగా 15 కిలోల గంజాయి స్వాధీనం చేయనుకోగా వాటి మొత్తం విలువ: రూ.3,75,000 ఉంటుంది.

**ఏసీపీ వి. మాధవి వ్యాఖ్యలు...**

బుధవారం పోలీస్ స్టేషన్‌లో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా హుజురాబాద్ డివిజన్ ఏసీపీ వి. మాధవి మాట్లాడుతూ: “మత్తు పదార్థాల వల్ల యువత భవిష్యత్తు పాడవుతోంది. మాదక ద్రవ్యాల దందాకు అడ్డుకట్ట వేయడానికి పోలీసులు గట్టిగా పనిచేస్తున్నారు. ప్రజలు కూడా సహకరించాలని కోరుతున్నాం. దాడిలో పాల్గొన్న సిబ్బంది ఎస్. రామకృష్ణ %-% ఇన్‌స్పెక్టర్ ఎ. సతీష్ సబ్‌ఇన్‌స్పెక్టర్ ఎం. యాఖుబ్, హెడ్ కానిస్టేబుల్ అబ్దుల్ ఖదీర్, ఆర్. జలేందర్, కానిస్టేబుళ్లు పట్టుబడిన నిందితులపై కేసు నమోదు చేసి మరింత దర్యాప్తు కొనసాగుతున్నట్లు పోలీసులు తెలిపారు.

## కార్మికుల వ్యతిరేక విధానాలవాలంబిస్తున్న మోడీ ప్రభుత్వం






**నాయకులు నాయిని రవి ఇంజాల మల్లేశం, ఈసంపల్లి సంజీవలు**

**హన్మకొండ జిల్లా జై భీమ్ న్యూస్**

దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెలో భాగంగా అన్ని కార్మిక సంఘాలు దేశవ్యాప్త ఐక్య కార్యాచరణలో భాగంగా హనుమకొండ ఏకశిలా పార్కు నుంచి కలెక్టర్ ఆఫీస్ వరకు జరిగిన నిరసన ర్యాలీలో భారత రాష్ట్ర సమితి కార్మిక విభాగం (బి.ఆర్.టి.యు) కార్మిక నాయకులు పార్టీ కార్పొరేటర్స్ ప్రజా ప్రతినిధులు వివిధ కార్మిక సంఘ నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ఈ సందర్భంగా భారత రాష్ట్రానికి కార్మిక విభాగ నాయకులు నాయిని రవి ఇంజాల మల్లేశం, ఈసంపల్లి సంజీవ మాట్లాడుతూ భారతదేశంలోని బిజెపి మోడీ ప్రభుత్వము కార్మిక వ్యతిరేక విధానాలను అవలంబిస్తుంది కొన్ని సంవత్సరాలుగా కార్మికులు పోరాడి సాధించుకున్న చట్టాలు 29ని రద్దు చేసి నాలుగు లేబర్ కోడ్లని ప్రవేశపెట్టింది. సంఘటిత, అసంఘటిత రంగంలో పనిచేస్తున్నటువంటి కార్మికులు ఉద్యోగులు ప్రాథమిక హక్కులను కోల్పోతున్నారు. కనీస వేతనము పనిగంటలు సామాజిక ఆర్థిక భద్రత అనేక రకమైన కార్మిక హక్కులను కోల్పోతున్నారు. ఈ నాలుగు లేబర్ కోట్లు అమలు జరిగితే కార్మిక వర్గం భావితరాలలో కార్మికులకి ఎటువంటి హక్కులు కూడా ఉండవు బిజెపి మోడీ ప్రభుత్వం కార్మిక లోకానికి అన్యాయం చేసి బడా పారిశ్రామిక, ప్రపంచీకరణ కి మేలు జరిగే విధంగా వ్యవహరిస్తుంది ఇప్పటివరకు భారతదేశంలో 29 చట్టాలు పూర్తిగా అమలు కాలేదు కనీస వేతనం 26,000 చెల్లించలేదు కనీస పని గంటల విధానాన్ని ఎనిమిది గంటలుగా నిర్ణయించలేదు, భవన నిర్మాణ రంగంలో పనిచేస్తున్న కార్మికులకి ఇవ్వలేదు, జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం పథకంలో పని చేస్తున్నటువంటి కార్మికులకి కనీస పని దినాలు కనీస వేతనం నిర్ణయించకుండా కార్మిక కర్షక లోకాన్ని వంచించి అన్యాయం చేస్తుంది, బిజెపి మోడీ ప్రభుత్వం బడా పారిశ్రామిక వేత్తలకు మాత్రమే పనిచేస్తుంది ఈ రకమైన విధానాల ద్వారా బడుగు బలహీన వర్గాల ప్రజలు అత్యధికంగా నష్టపోతున్నారు కావున మోడీ ప్రవేశపెట్టిన నాలుగు లేబర్ కోళ్లను వెంటనే ఉపసంహరించుకొని కార్మిక లోకానికి మోడీ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో భారత రాష్ట్ర సమితి ప్రజాప్రతినిధులు జిడబ్ల్యుఎంసి డిప్యూటీ మేయర్, కార్పొరేటర్లు సోదా కిరణ్, సుంకు నర్సింగ్, ఇమ్మడి రజిత రాజు, కార్మిక నాయకులు శివ కుమార్, పార్టీ డివిజన్ అధ్యక్షులు నాయకులు బీఆర్ఎస్ కార్మిక విభాగ పక్ష నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## నటులు శ్రీకాంత్, కృష్ణలకు బెయిల్

**షరతలుతో కూడిన బెయిల్ ఇచ్చిన హైకోర్టు**

**చెన్నై,జూలై9(జై భీమ్ న్యూస్):**

డ్రగ్స్ కేసులో నటులు శ్రీకాంత్, కృష్ణకు మద్రాస్ హైకోర్ట్ షరతులతో కూడిన బెయిల్ ఇచ్చింది. చిత్ర పరిశ్రమలో కలకలం రేపిన డ్రగ్స్ కేసులో నటులు శ్రీకాంత్, కృష్ణకు మద్రాస్ హైకోర్ట్ షరతులతో కూడిన బెయిల్ మంజూరు చేసింది. డ్రగ్స్ సేవించిన ఆరోపణలతో గత జూన్‌లో శ్రీకాంత్, కృష్ణను పోలీసులు అరెస్ట్ చేశారు. వీరిద్దరి వ్యక్తిగత బెయిల్ పిటిషన్లపై బుధవారం మద్రాస్ హైకోర్టులో విచారణ జరిగింది. మరోవైపు, ఈ కేసుకు సంబంధించిన దర్యాప్తు కొనసాగుతోంది. జూన్ 23వ తేదీన శ్రీకాంత్‌ను చెన్నై నగరంలోని డ్రగ్ నెట్‌వర్క్‌లో పాలుపంచుకున్నారనే ఆరోపణలతో నంగనల్లూరు పోలీసులు అరెస్ట్ చేశారు. వారం రోజుల తర్వాత కృష్ణ, ఆయన సహచరుడిని కూడా అదే కేసులో బ్యాంక్ లావాదేవీలు, సాక్షుల వాంగ్మూలాల ఆధారంగా పోలీసులు అరెస్ట్ చేశారు. మద్రాసు హై కోర్టు బెయిల్ మంజూరు చేయడంతో నటు-లు శ్రీకాంత్, కృష్ణ విడదల అయ్యారు.

## పబ్‌లు, క్లబ్‌లు కాదు.. అసెంబ్లీకి రండి

**సీఎం రేవంత్ స్ట్రాంగ్ కౌంటర్**

**హైద్రాబాద్ జై భీమ్ న్యూస్**



కృష్ణా, గోదావరి జలాలపై అసెంబ్లీలో చర్చిద్దామని కేసీఆర్‌ను ఆహ్వానించానని.. ప్రతిపక్ష నేత సభకు రావాలని సూచన చేశా కానీ సవాల్ చేయలేదని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. వీధుల్లో, క్లబుల్లో, పబ్బుల్లో కాకుండా అసెంబ్లీలో చర్చకు రమ్మన్నాం. కానీ ఒకాయన (కేటీఆర్) ప్రెస్ క్లబ్?కి వెళ్లి చర్చకు రమ్మని సవాల్ చేశారని ఫైర్ అయ్యారు. ఆయన పేరు ఎత్తడం కూడా నా స్థాయికి తగదని.. ఇకనైనా వీధులు, పబ్బులు, క్లబ్బులు కాకుండా చట్ట సభలకు చర్చకు రావాలన్నారు. బుధవారం (జులై 9) ప్రజా భవన్?లో కృష్ణా, గోదావరి జలాలపై మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి పవర్ పాయింట్ ప్రజంటేషన్ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సీఎం రేవంత్ రెడ్డి పాల్గొన్నారు. పీపీటీ అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. తెలంగాణ వచ్చాక 10 ఏళ్లు కేసీఆరే సీఎంగా ఉన్నారు. నీటి పారుదల శాఖకు కేసీఆర్, ఆయన కుటుంబ సభ్యులే మంత్రులుగా ఉన్నారని పేర్కొన్నారు. కేసీఆర్ పాలనలో కృష్ణా, గోదావరి జలాల్లో తెలంగాణకు తీవ్ర నష్టం జరిగిందని విమర్శించారు. కృష్ణా జలాల్లో తెలంగాణకు 299 టీఎంసీలు చాలని కేసీఆర్ సంతకం చేశారు. బేసిన్లు లేవు.. భేషజాలు లేవంటూ గోదావరి నీళ్లు కూడా రాయలసీమకు తరలించుకోండని జగన్?కు సలహా ఇచ్చారు. రాయలసీమను రతనాల సీమ చేస్తానని ప్రకటించిందే కేసీఆర్. కృష్ణా పరివాహక ప్రాంతంలో రైతులకు కేసీఆర్ మరణశాసనం రాశారు” అని విమర్శించారు. రాష్ట్రంలోకి కృష్ణా ప్రవేశించిన చోటే నీటిని ఒడిసి పట్టుకోవాల్సిందని.. జురాల నుంచే తెలంగాణకు నీళ్లు తెచ్చుకునేది ఉంటే రాష్ట్రం మరోలా ఉండేదని అన్నారు. అనాడు చిన్నారెడ్డి జురాల విషయం చెప్తే.. నిండు సభలో కేసీఆర్ అవమానించారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇప్పుడు ఆంధ్రవాళ్లు శ్రీశైలం వెనకాల పోతిరెడ్డి పాడు నుంచే నీటిని తోడేస్తున్నారన్నారు. కుల్వకుర్తి ఎత్తిపోతలకు ఇప్పటికీ నీటి కేటాయింపు లేదని.. కృష్ణాలో పెండింగ్ ప్రాజెక్టులు పూర్తి చేయకపోవడం వల్లే ఈ దుస్థితి వచ్చిందని దుయ్యబట్టారు. ప్రజలను తప్పుదోవ పట్టించేందుకే బీఆర్ఎస్ మాట్లాడుతోందని ఫైర్ అయ్యారు.

## దేశవ్యాప్తంగా కార్మిక సంఘాల బంద్

**బంద్‌కు పది ట్రేడ్ యూనియన్ల మద్దతు**
**దాదాపు 25కోట్ల మంది విధులు బహిష్కరించినట్లు సమాచారం**

**న్యూఢిల్లీ,జూలై9(జై భీమ్ న్యూస్):**

కేంద్ర ప్రభుత్వం కార్మికులు, రైతులకు వ్యతిరేకంగా అనుసరిస్తున్న వైఖరికి నిరసనగా ట్రేడ్ యూనియన్ సంస్థలు బుధవారం దేశవ్యాప్త బంద్‌కు పిలుపునిచ్చాయి. దేశ వ్యాప్తంగా ఉన్న 10 సెంట్రల్ ట్రేడ్ యూనియన్లు బంద్‌లో పాల్గొన్నాయి. ట్రేడ్ యూనియన్లకు రైతు సంఘాలు సైతం మద్దతుగా నిలిచాయి. దేశ వ్యాప్తంగా దాదాపు 25 కోట్ల మంది ప్రభుత్వ ఉద్యోగులు తమ విధుల్ని బహిష్కరించినట్లు సమాచారం. ఇక, కేరళలో బంద్ ప్రభావం బాగా కనిపిస్తోంది. ప్రజా రవాణా వ్యవస్థ పూర్తిగా ఆగిపోయింది. ప్రభుత్వ, ప్రైవేట్ రంగ సంస్థలు, షాపులు మూతపడ్డాయి. కోయికోడ్, మలప్పరం, కన్నూర్, కాసరగడ్‌లలో బంద్ పూర్తి స్థాయిలో జరుగుతోంది. రోడ్లు మొత్తం నిర్మానుషంగా మారాయి. ఒడిశా రాష్ట్రంలో సీఐటీ-యూ శ్రేణులు రోడ్లపై నిరసనలు వ్యక్తం చేశాయి. ప్రభుత్వ ఉద్యోగుల కనీస పెన్షన్ 9 వేల రూపాయలు చేయాలని డిమాండ్ చేశాయి. పశ్చిమ బెంగాల్లో ట్రేడ్ యూనియన్ల నిరసలు ఉద్రిక్తతలకు దారి తీస్తున్నాయి. నిరసనకారులు ఓ చోట రోడ్డుపై దిష్టి బొమ్మను దగ్ధం చేశారు. మిద్నాపూర్ బస్ట్ స్టేషన్‌ను సైతం ముట్టడించారు. బీహార్‌లో అయితే ఏకంగా రైల్వే ట్రాకులపైకి వచ్చి మరీ ఆందోళనకారులు నిరసన వ్యక్తం చేస్తున్నారు. ఆర్జేడీ శ్రేణులు దర్భంగాలో నమో భారత్ రైలును ఆపేశాయి. ఇక, ముంబైలో భారత్ బంద్‌ను దృష్టిలో పెట్టుకుని పలు ప్రైవేట్ రంగ సంస్థలు ఉద్యోగులకు వర్క్ ఫ్రమ్ హోమ్ ఇచ్చాయి. తమిళనాడు, కర్ణాటక, ఏపీ, తెలంగాణలలో ట్రేడ్ యూనియన్ల బంద్ ప్రభావం అంతగా కనిపించటం లేదు.

# స్థానిక నాయకత్వం సమర్థించలేని పరిస్థితి మాజీ ఎమ్మెల్యేది

**ప్రజల సమస్యలపై విని, స్పందించే సమయం లేని పరిస్థితిలో బీఆరెస్ కార్పొరేటర్లు**

**స్మార్ట్ సిటీ నిధులను సద్వినియోగం చేయలేని దుస్థిలో గత పాలకులు**

**వెనక్కి వెళ్లిన స్మార్ట్ సిటీ నిధులని అభివృద్ధి చేస్తున్న ఘనత నాయిని రాజేందర్ రెడ్డి**

**కనివిని ఎరుగని రీతిలో అన్ని పార్టీల కార్పొరేటర్లకు నిధులని కేటాయించిన నాయిని**




**హన్మకొండ జిల్లా జై భీమ్ న్యూస్**

కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధిని, స్థానిక శాసనసభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి అభివృద్ధిని ఓర్వలేక ప్రత్యక్ష పార్టీ కార్పొరేటర్లు అవాక్కులు చివాకులు చేస్తూ, ప్రజలను తప్పదో పట్టిస్తూ బురదల్లే ప్రయత్నం చేస్తున్నారని కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రతినిధులు నాయకులు మండిపడ్డారు. బుధవారం రోజున హనుమకొండలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బిఆర్ఎస్ కార్పొరేటర్లు ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డిని విమర్శించే స్థాయి కాదని, ఎమ్మెల్యేని విమర్శించడానికి స్థానిక కార్పొరేటర్లు లేరన్నట్టుగా పక్క నియోజకవర్గ కార్పొరేటర్ లు మాట్లాడటం హాస్యాస్పదం అని అన్నారు. మాజీ ఎమ్మెల్యేకి సమర్థించే స్థానిక నాయకత్వం వారి పార్టీలో లేకపోవడం చాలా దురదృష్ట కరమని తెలిపారు. గత పాలకుల మాదిరి కుండా ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి ప్రాంతాలను స్థానిక అవసరలను బట్టి నిధులను కేటాయిస్తున్నారాని, పార్టీలకు అతీతంగా పాలన, అభివృద్ధి సాగిస్తున్నారని అన్నారు. బిఆర్ఎస్ కార్పొరేటర్లు మీ వార్డులలో కేటాయించిన నిధులకు భాహిరంగ చర్చకు సిద్ధమా అని సవాల్ విసిరారు. గతంలో లేని విధంగా కంగ్రెస్ బీజేపీ బి ఆర్ ఎస్ పార్టీల కార్పొరేటర్ ల వార్డులలో సమానంగా నిధులను కేటాయించారని తెలిపారు. ఇటీవలే జరిగిన కార్పొరేషన్ సమావేశంలో ప్రజా సమస్యలపై స్పందించే సహనం లేని ప్రతిపక్ష కార్పొరేటర్లు బయటకు వెళ్లి మాట్లాడటం సిగ్గుచేటు. గత ప్రభుత్వం హయాంలో కేంద్రం నుంచి వచ్చిన స్మార్ట్ సిటీ నిధులను సద్వినియోగం చేయకుండా వెనక్కి పంపిన చరిత్ర మీది అని మండిపడ్డారు. ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి 300 కోట్ల స్మార్ట్ సిటీ నిధులను వెనక్కి తీసుకువచ్చి అమలు చేస్తున్నారని తెలిపారు. బిఆర్ఎస్ కార్పొరేటర్ డివిజన్ లలో గడిచిన 18 నెలల్లో 45 వ డివిజన్ లో 4 కోట్లు, డిప్యూటీ మేయర్ గారి డివిజన్ లో 2.46కోట్లు,పరకాల నియోజవర్గానికి చెందిన బి ఆర్ ఎస్ 3 డివిజన్ లలో 9 కోట్ల నిధులను కేటాయించిన విషయాన్ని ఆధారాలతో మీడియా ముఖంగా చూయించారు. భద్రకాలి చెరువు, బండ్ అభివృద్ధి విషయంలో ఈ ప్రభుత్వం ఎంతో చిత్తశుద్ధితో పనిచేస్తున్నదని, ఆన్లైన్ ద్వారా జరిగే టెండర్ పక్రియలో ఎవరైనా పాల్గొనవచ్చు అని ఈ విషయం తెలియని మీరు మంత్రి పొంగులేటి బంధువులు పనిచేస్తున్నారని అనడం మీకు పరిజ్ఞానలోపం ఉందని తెలుపుకోచ్చారు. మాడ విధుల అభివృద్ధిలో జరుగుతున్న పురోగతిపై వస్తున్న ఆదరణ ఓర్వడం లేదని విమర్శించారు. ఈ మీడియా సమావేశంలో జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ అజీజ్ ఖాన్, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ తోట వెంకటేశ్వర్లు, కార్పొరేటర్లు సయ్యద్ విజయ శ్రీ రజాలి, జక్కుల రవీందర్ యాదవ్, వేముల శ్రీనివాస్, ఏనుగు మానస రాంప్రసాద్, మామిండ్ల రాజు నెక్కొండ కవిత కిషన్,గుంటి శ్రీనివాస్, చీకటి శారద ఆనంద్, కమలాపూర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ ఝాన్సీ రాణి రవీందర్, మాజీ కార్పొరేటర్లు అబూబకర్,బొడ డిన్న,తాడిశెట్టి విద్యాసాగర్, వీరగంటి రవీందర్, పుప్పాల ప్రభాకర్, నాగరాజు, సుంచు అశోక్, నాయకులు పులి రాజు, రహీమున్నీసా, నలుబొల సతీష్, కుమార్ యాదవ్, మాడిశెట్టి సతీష్, తదితరులు పాల్గొన్నారు.

# నరసాపురం-అరుణాచలం మధ్యప్రత్యేక ట్రైన్

**జెండా ఊపి ప్రారంభించిన కేందరమంత్రి వర్మ**

**భీమవరం,జూలై9(జై భీమ్ న్యూస్):**

నరసాపురం - తిరువణ్ణామలై(అరుణాచలం) స్పెషల్ -ట్రైన్ సర్వీసు ద్వారా ఉమ్మడి తూర్పు, పశ్చిమ గోదావరి జిల్లా వాసులకు లబ్ధి చేకూరుతుందని కేంద్ర భారీ పరిశ్రమలు, ఉక్కు శాఖల సహాయ మంత్రి భూపతిరాజు శ్రీనివాస వర్మ తెలిపారు. బుధవారం నరసాపురం రైల్వే స్టేషన్‌లో నరసాపురం, తిరువణ్ణామలై స్పెషల్ ట్రైన్‌ను ఎమ్మెల్యే బొమ్మిడి నాయకర్‌తో కలిసి కేంద్రమంత్రి శ్రీనివాస వర్మ జెండా ఊపి ప్రారంభించారు. అనంతరం ఇందులో ఆయన భీమవరం వరకు ప్రయాణించారు. ఈ సందర్భంగా ఆయన విలేకర్లతో మాట్లాడుతూ.. అరుణాచలం వెళ్ళి ఒక్కసారైనా గిరి ప్రదక్షిణ చేసుకోవాలని యావత్ హిందూ భక్తుల కోరిక అని తెలిపారు. అలాగే ఈ రైలు ద్వారా తిరుపతి, అరుణాచలం వెళ్లి దేవుడిని దర్శనం చేసుకునే అవకాశం ప్రయాణికులకు కలుగుతుందన్నారు. మూడు నెలలు పాటు- ఈ సర్వీసును స్పెషల్ -ట్రైన్‌గా నడిపేందుకు అధికారులు ఒప్పుకున్నారన్నారు. రాబోయే రోజుల్లో వారానికి మూడు రోజులు సర్వీసు నడిపే విధంగా చర్యలు తీసుకుంటామని చెప్పారు.

# కర్నాటక సిఎం మార్పు ఊహాగానాలు

**ప్రియాంకతో డికె శివకుమార్ భేటీ**

**న్యూఢిల్లీ,జూలై9(జై భీమ్ న్యూస్):**

సిఎం మార్పుపై ఊహాగానాలు చెలరేగుతున్న వేళ కర్ణాటక ఉప ముఖ్యమంత్రి డీకే శివకుమార్ బుధవారంనాడు న్యూఢిల్లీలో కాంగ్రెస్ సీనియర్ నాయకురాలు ప్రియాంక గాంధీని కలుసుకున్నారు. కర్ణాటకలో సీఎం మార్పు అంశంపై కొద్దిరోజులుగా పార్టీలో రాజకీయాలు వేడెక్కుతున్న నేపథ్యంలో డీకే సమావేశం ప్రాధాన్యతను సంతరించుకుంది. ప్రియాంకతో సమావేశంపై డీకేను అడిగినప్పుడు ఆయన మర్యాదపూర్వక భేటీ అని అన్నారు. ఐదేళ్ల పాటు- తానే ముఖ్యమంత్రిగా ఉంటానని కర్ణాటక ముఖ్యమంత్రి సిద్ధరామయ్య ఇటీవల తేల్చిచెప్పారు. డీకే, తానూ కలిసి పనిచేస్తున్నామని, పార్టీ ఐక్యంగా ఉందని చెప్పారు. డీకే శివకుమార్ సైతం తనకు మరో దారి లేదని, అధిష్ఠానం నిర్ణయానికే తాను కట్టుబడి ఉంటానని చెప్పారు. కాగా, 2023 అసెంబ్లీ ఎన్నికల్లో విజయానంతరం చెరో రెండున్నరేళ్ల సీఎంగా ఉండేందుకు ఈ ఇద్దరు నేతల మధ్య అవగాహన కుదిరిందనే ప్రచారం మొదట్నించీ జరుగుతోంది. అయితే అలాంటిదేమీ లేదని ఇరువురూ బహిరంగంగా చెబుతున్నప్పటికీ పార్టీ వర్గాల్లో మాత్రం రొటేషనల్ చీఫ్ మినిస్టర్ ఒప్పందంపై ఎడతెగని చర్చ ఇప్పటికీ జరుగుతూనే ఉంది.

# న్యావాదుల సంక్షేమానికి పెద్దపీట

**బార్ కౌన్సిల్ చైర్మన్ నరసింహా రెడ్డి**

**హైదరాబాద్,జూలై9(జై భీమ్ న్యూస్):**

తెలంగాణ బార్ కౌన్సిల్ కీలక నిర్ణయాలు తీసుకుంది. ఈ నిర్ణయాలను బార్ కౌన్సిల్ చైర్మన్ ఎ. నరసింహా రెడ్డి వెల్లడించారు. న్యాయవాదుల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకొని బార్ కౌన్సిల్ పలు నిర్ణయాలు తీసుకున్నట్లు- ఆయన తెలిపారు. ఒకవేళ న్యాయవాదులు మృతి చెందితే.. వారి కుటుంబానికి రూ. 10 లక్షల పరిహారం అందిస్తామని చెప్పారు. అలాగే న్యాయవాదులకు వచ్చే ఆరోగ్య భీమాను రూ. 5 లక్షలకు పెంచినట్లు- తెలిపారు. ప్రభుత్వం గతంలో న్యాయవాదులకు హామీ ఇచ్చిన రూ. 100 కోట్లు- వెంటనే చెల్లించాలని బార్ కౌన్సిల్ చైర్మన్ నరసింహా రెడ్డి డిమాండ్ చేశారు. న్యాయవాదుల సంక్షేమం కోసం ప్రభుత్వం సహకరించాలని విజ్ఞప్తి చేశారు. ఇదిలాఉండగా.. 35 సంవత్సరాల పైబడిన ప్రాక్టీస్ చేస్తున్న న్యాయవాదులందరికీ అడ్వకేట్ వెల్ఫేర్ అసోసియేషన్‌లో చోటు- కల్పిస్తామని ఈ సందర్భంగా నరసింహా రెడ్డి తెలిపారు. అక్టోబర్ 6వ తేదీ నుంచి బార్ కౌన్సిల్ కొత్త నిర్ణయాలు అమల్లోకి వస్తాయని ఆయన స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో బార్ కౌన్సిల్ వైస్ చైర్మన్ సునీల్ గౌడ్, బార్ కౌన్సిల్ జాతీయ సభ్యులు విష్ణు వర్ధన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# డిప్యూటి సిఎంతో మాధవ్ భేటీ

**మర్యాదపూర్వకంగా కలుసుకున్న బిజెపి అధ్యక్షుడు**

**అమరావతి,జూలై9(జై భీమ్ న్యూస్):**

మంగళగిరి జనసేన పార్టీ కార్యాలయంలో ఏపీ డిప్యూటీ- సీఎం పవన్ కళ్యాణ్‌ను బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు పీవీఎన్ మాధవ్ కలిశారు. ఏపీ రాష్ట్ర బీజేపీ అధ్యక్ష బాధ్యతలు స్వీకరించిన తర్వాత మర్యాదపూర్వకంగా డిప్యూటీ సీఎంను కలిశారు. ఈ సందర్భంగా మాధవ్‌కు పవన్ శాలువా కప్పి శు భాకాంక్షలు చెప్పారు. ఈ భేటీలో ఇద్దరు పలు కీలక రాజకీయ అంశాలపై చర్చించారు. కూటమి కార్యాచరణ, ప్రభుత్వంలో భాగస్వామ్యం, రాజకీయ సమన్వయంపై నేతలు చర్చించారు. జనసేన-బీజేపీ మిత్రపక్షాల మధ్య సమన్వయం పెంచే దిశగా చర్చలు జరిగినట్లు- తెలుస్తోంది. బీజేపీ ఆంధ్రప్రదేశ్ అధ్యక్షుడిగా పీవీఎన్ మాధవ్ ఈరోజు బాధ్యతలు స్వీకరించారు. విజయవాడలోని బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో నూతన అధ్యక్షుడిగా బాధ్యతలు చేపట్టారు. ఏపీ బీజేపీ అధ్యక్ష పదవికి మాధవ్ ఒక్కరే నామినేషన్ వేసిన విషయం తెలిసిందే. మాధవ్‌కు బీజేపీ, దాని అనుబంధ సంస్థల్లో పనిచేసిన అనుభవం ఉంది. మొన్నటివరకు ఏపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా ఉన్న మాధవ్.. గతంలో శాసన మండలిలో బీజేపీ ఎ÷-లోర్ లీడర్‌గా పనిచేశారు. ఆర్‌ఎస్‌ఎస్, బీజేవైఎంలో బాధ్యతలు నిర్వర్తించారు. బీజేపీ సీనియర్ నేత, దివంగత చలపతిరావు కుమారుడు మాధవ్ అన్న విషయం తెలిసిందే.

# నమ్మి ఓట్లేస్తే సీమకు నీళ్ల తరలిస్తారా

**నీటి వాటాలపైమిరేం చేశారో..మేమేం చేశామో తేలుద్దాం**

**అసెంబ్లీ కాదంటే..మీ ఫామ్ హౌజ్‌లో చర్చకు మేం రెడీ**

**నిపుణులను కూడా పిలుద్దాం..వారి సమక్షంలో చర్చిద్దాం**

**మాజీ సిఎం కెసిఆర్‌కు సిఎం రేవంత్ సవాల్**

**హైదరాబాద్,జూలై9(జై భీమ్ న్యూస్):**

తెలంగాణ ప్రజలు నమ్మి ఓట్లు వేస్తే ..వారిని వంచించేలా కేసీఆర్ నీళ్ళు రాయలసీమకు ఇచ్చారని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. తెలంగాణ జాతిపిత అని చెప్పుకునే ప్రయత్నం చేస్తున్నారు కదా.. తెలంగాణలో ఆయనకట్టు- ఎందుకు తగ్గించారని ప్రశ్నించారు. నల్గొండకు కోతలు... రంగారెడ్డి కి నీళ్ళు ఇవ్వలేదన్నారు.. గోదావరి నీళ్లు రాయలసీమ తీసుకుపోతే తప్పులేదని అన్నారని చెప్పారు. పొద్దున్న క్లబ్.. రాత్రి ఐతే పబ్బుల్లో చర్చ చేయాలని చూస్తున్నారని సంచలన వ్యాఖ్యలు చేశారు.. కేసీఆర్.. మీ సుదీర్ఘ అనుభవం తీసుకుంటామని సీఎం పునరుద్ఘాటించారు. మీరు ఏ రోజు చెప్తే.. ఆ రోజు సభ పెడతామని.. స్పీకర్ అనుమతితో నిపుణులను పిలిచే వెసులు బాటు చేస్తామన్నారు. రాజకీయాల్లో ఎలా ఉన్నా.. నిపుణుల అభిప్రాయాలు కూడా సభ నుంచి ప్రజలకు తెలియాలన్నారు.. కేసీఆర్.. ఎప్పుడు అంటే అప్పుడు సభ పెడతామని పునరుద్ఘాటించారు. 9 ఏళ్లలో మీరు చేసిన నిర్ణయాలు.. ఏడాదిన్నర లో మేము చేసిన ప్రయత్నాలు సభలో చర్చ పెడదామన్నారు. మంచి వాతావరణంలో చర్చ చేద్దామని.. ఎవరి గౌరవానికి భంగం కలగకుండా చూసే బాధ్యత తనదని సీఎం ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. కేసీఆర్...మీరు రండి. నిపుణులను పిలుస్తాం. మా డాక్యుమెంట్ సభలో పెడతాం. మీరు సూచన చేయండి.. అవసరం అనుకుంటే మార్చుకుంటాం. కేసీఆర్.. ప్రతిపక్ష నాయకుడు. ఆయన ఆరోగ్యం బాగుండాలి అని నేను కోరుకుంటున్న. ఆయన కొడుకు మాత్రం నేనున్న అంటారు. మీ కుటుంబ సభ్యుల లొల్లి ఉంటే కుల పెద్దల్లో.. ఇంటి పెద్దల్లో కూర్చొని మాట్లాడుకోండి. ఎర్రవల్లి ఫామ్ హౌస్ కి మా మంత్రులను పంపిస్తా. కేసీఆర్ ఆరోగ్యం సహకరించక పోతే కుర్చీలో కూర్చోండి. ఎర్రవెల్లి ఫామ్ హౌస్ లో మాక్ అసెంబ్లీ పెడదాం. మంత్రులు వద్దు అంటే... నేనే వస్తా. క్లబ్బులు.. పబ్బులకు మేము దూరం. చదువుకునే రోజుల నుండి మేము దూరం. గంజాయి బ్యాచు లను అణచివేతకు మెమో వ్యవస్థ ఏర్పాటు చేశాం. ఐతే అసెంబ్లీ.. లేదంటే మండలి... కాదు కూడదు అంటే ఎర్రవెల్లి ఫార్మ్ హౌస్ కి వస్తా. కానీ పబ్బులకు రాను. ఎవరు పెరిగిన వాతావరణం... వాళ్ళను అటు- ఆలోచించేలా చేస్తుంది. మేము ఊర్లో పెరిగినం. హరీష్ రావు.. శ్రీధర్ బాబుకి ఫోన్ చేసి బెదిరిస్తున్నారు. ప్రజా భవన్...ప్రజలది. మేము వ్యక్తిగత ప్రయోజనాల కోసం వాడటం లేదు. పాత పది జిల్లాలలో ప్రజలకు వివరించేలా సమావేశాలు పెట్టండి. కడియం శ్రీహరి.. కేకే.. కోదండరాం లాంటి వాళ్ళు చర్చ చేయండి. ఏపీ సీఎం వరద జలాల తీసుకు పోతాం అంటున్నారు. మా నల్గొండ కు..రంగారెడ్డి కి వరద జలాల మేము తీసుకుపోతే మీకు ఏం నష్టం. వరద జలాల లెక్క తేల్చి వాడుకుందాం. మేము వాడుకున్నాకా వరద ఉందా..బురద ఉందా అని తెలుస్తుంది. కాళేశ్వరం కూలింది కాబట్టి మీకు వరద కనిపిస్తుంది. మీకు ఇన్ఫ్లుయెన్స్ ఉంది కదా అని మోడీ దగ్గరికి పోతా అంటే ఎలా? డైరెక్ట్ సుప్రీం కోర్టు కేసులు తీసుకోదు. మేము మా బాధ చెప్పుకుంటున్నాం. ఏది కాదన్నప్పుడు మా వ్యూహం మాకు ఉంటదని సీఎం రేవంత్‌రెడ్డి వ్యాఖ్యానించారు.

# యెమెన్ జాతీయుడి హత్య కేసు

**భారతీయ నర్సు నిమిషాకు ఉరిశిక్ష**

**క్షమాభిక్ష తిరస్కరించిన అధ్యక్షుడు**

**జూలై 16న ఉరిశిక్ష అమలుకు నిర్ణయం**

**న్యూఢిల్లీ,జూలై9(జై భీమ్ న్యూస్):**

యెమెన్ జాతీయుడి హత్య కేసులో ఉరిశిక్ష పడిన భారతీయ నర్సు నిమిషా ప్రియకు వచ్చే వారం జూలై 16న ఉరిశిక్ష అమలు చేయనున్నారు. గత సంవత్సరం, కేరళకు చెందిన నిమిషా ప్రియకు యెమెన్ అధ్యక్షుడు మరణశిక్షను ఆమోదించిన విషయం తెలిసిందే. అప్పటి నుండి ఈ విషయాన్ని నిశితంగా పరిశీలిస్తున్నామని, ఆమె కుటుంబ సభ్యులతో క్రమం తప్పకుండా సంప్రదింపులు జరుపుతున్నామని విదేశాంగ మంత్రిత్వ శాఖ వర్గాలు తెలిపాయి. సాధ్యమైన అన్ని సహాయాన్ని అందిస్తున్నామని స్పష్టం చేశారు. ఉరిశిక్ష పడిన ప్రియా క్షమాభిక్షను ఆ దేశ అధ్యక్షుడు రషద్ అల్-అలిమి గతంలో తిరస్కించారు. 2017 నుంచి యెమెన్ జైలులో శిక్ష అనుభవిస్తున్న నిమిష ప్రియాకు హత్య నేరానికి గాను 2018లో అక్కడి సుప్రీంకోర్టు ఉరిశిక్ష విధిస్తూ తీర్పు నిచ్చింది. తలాల్ అబ్దో మహదీ అనే యెమెన్ పౌరుడి నుంచి తన పాస్‌పోర్ట్‌ను తీసుకునే క్రమంలో అతడికి మత్తుమందు ఇంజెక్ట్ చేసిన ప్రియా హత్యచేసినట్టు- పోలీసుల విచారణలో వెల్లడయ్యింది. ఈ కేసులోనే ఆమెను దోషిగా నిర్ధారించిన ట్రయల్ కోర్టు.. ఉరిశిక్ష ఖరారు చేసింది. దీనిపై ఆమె అక్కడ సుప్రీంకోర్టులో అప్పీల్ చేయగా.. కింద కోర్టు తీర్పును సమర్థించింది. చివరకు క్షమాభిక్ష కోసం యెమెన్ అధ్యక్షుడికి ప్రియా పెట్టుకున్న అభ్యర్థన తిరస్కరణకు గురయ్యింది. కోచిలో పలువురు ఇళ్లలో పనికి వెళ్లే తన తల్లికి సాయంగా ఉండాలని నిర్ణయించుకున్న నిమిష ప్రియ 19 ఏళ్లు కూడా నిండకుండానే 2008లో యెమెన్‌కు వెళ్లింది. యెమెన్‌కు వెళ్లిన మూడేళ్లకి, కోచికి తిరిగి వచ్చిన నిమిష, టామీ థామస్ అనే ఆటో డ్రైవర్‌ను పెళ్లాడింది. పెళ్లయిన తర్వాత థామస్ కూడా నిమిషతో కలిసి యెమెన్ వెళ్లాడు. అక్కడ ఒక ఎలక్ట్రీషియన్‌కు అసిస్టెంట్‌గా పని చేశారు. అయితే 2012లో నిమిషకు ఒక కూతురు పుట్టాక, యెమెన్‌లో బిడ్డను పెంచడం కష్టమవుతుందని, థామస్ పాపతో కలిసి భారత్‌కు తిరిగి వచ్చేశారు. రెండేళ్ల తర్వాత, 2014లో ఒక బిజినెస్ పార్టనర్‌తో నిమిష సొంతంగా ఒక క్లినిక్‌ను ప్రారంభించారు. యెమెన్‌లో ఒక వ్యాపారాన్ని ప్రారంభించాలంటే స్థానికులు కచ్చితంగా భాగస్వామిగా ఉండాలి. నిమిషకు తలాల్ అబ్దో మాహ్ది అనే వ్యక్తి స్థానిక వ్యాపార భాగస్వామిగా ఉన్నారు. నిమిష కూతురి బాప్టిజం కోసం భారత్‌కు వచ్చినప్పుడు, మాహ్ది కూడా ఆమెతో వచ్చారు. నిమిష ఇంటికి వెళ్ళినప్పుడు తన పెళ్లి ఫోటోలను మాహ్ది దొంగిలించారు. తరువాత నిమిషతో తనకి పెళ్లయినట్లు చిత్రీకరించారు. నిమిషను చిత్రహింసలు పెట్టి, క్లినిక్ ఆదాయం మొత్తం అక్రమంగా తీసేసుకునేవారనే ఆరోపణలు మాహ్ది మీద ఉన్నాయి. మాహ్దికు హానికరమైన మోతాదులో మత్తు మందు ఇచ్చి, తన మృతదేహాన్ని ఛిద్రం చేశారన్న ఆరోపణలు ఎదుర్కొని, 2017లో నిమిష జైలుకు వెళ్లింది.

# ఎసిబి వలలో మహిళా అధికారి

**8 వేలు లంచం తీసుకుంటుండగా పట్టివేత**

**హైదరాబాద్,జూలై9(జై భీమ్ న్యూస్):**

రాష్ట్రంలో ఏసీబీ దూకుడు పెంచింది. వేలకు వేలు జీతాలు వస్తోన్న అడ్డదారుల్లో లంచాలు తీసుకుంటున్న అవినీతి అధికారుల భరతం పడుతోంది. ఈ క్రమంలోనే ఏసీబీ అధికారులకు మరో అవినీతి అధికారి చిక్కారు. పని మీద వచ్చిన ఓ వ్యక్తి నుంచి లంచం తీసుకుంటుండగా ఏసీబీ అధికారులు రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకున్నారు. మాదాపూర్ సర్కిల్ డిప్యూటీ స్టేట్ టాక్స్ ఆఫీసర్‌గా పని చేస్తోన్న సుధా ఓ కంపెనీకు సంబంధించిన జీఎస్టీ రిజిస్ట్రేషన్ ప్రాసెస్ చేయడానికి వచ్చిన వ్యక్తిని రూ.8 వేలు లంచం డిమాండ్ చేసింది. దీంతో బాధితుడు ఏసీబీని ఆశ్రయించాడు. ఈ మేరకు రంగంలోకి దిగిన ఏసీబీ అధికారులు హైదరాబాద్ నాంపల్లిలోని గగన్ విహార్‌లో సదరు వ్యక్తి నుంచి లంచం తీసుకుంటుండగా సుధాను రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకున్నారు. అనంతరం గగన్ విహార్‌లో తనిఖీలు చేశారు. నిందితురాలు సుధాపై కేసు నమోదు చేసి రిమాండ్‌కు తరలించారు. ఇటీవల ఏసీబీకి చిక్కుతున్న వారిలో ఎక్కువగా మహిళా ఆఫీసర్లు ఉండటం గమనార్హం.

జై భీమ్
తెలుగు దినపత్రిక
POWER OF PEOPLE
సమస్యలపై సమరంగా
Jai Bheem TV
STRUGGLE FOR JUSTICE
సామాన్యుడి ఆయుధంగా

# మెగాస్టార్ మూవీకి ప్రత్యేక ప్రమోషన్



మెగాస్టార్ చిరంజీవి –అనీల్ రావిపూడి కాంబినేషన్‌లో రూపొందుతోన్న సినిమా షూటింగ్ వేగంగా ముందుకు సాగుతోంది. ఆర్‌ఎఫ్‌సిలో షూటింగ్ సాగుతోంది. నయనతార ఇందులో హీరోయిన్‌గా నటిస్తుండగా, ఈ కాంబినేషన్ పై అభిమానుల్లో మంచి అంచనాలు నెలకొన్నాయి. చిరంజీవితో చేస్తున్న ఈ ప్రాజెక్ట్ విషయంలో అయితే ఈ ప్రమోషన్‌కి మరింత వెయిట్ కలిగింది. సినిమా షూటింగ్ దశలోనే నయనతార క్యారెక్టర్ ఇంట్రడక్షన్‌తోనే ప్రేక్షకుల దృష్టిని ఆకర్షించారు. ఇక తాజాగా.. ఇప్పుడు ఈ చిత్రానికి సంబంధించిన మరో స్పెషల్ సర్ప్రైజ్ బయటకు వచ్చింది. ప్రముఖ ఛానల్ జీ తెలుగు లో ప్రసారమయ్యే ఓ ప్రత్యేక కార్యక్రమంలో చిరంజీవి ఈ సినిమా ప్రమోషన్‌లో భాగంగా హాజరయ్యారు. ఈ ఎపిసోడ్ త్వరలోనే టెలికాస్ట్ కానుండగా, ఇప్పటికే రిలీజైన ప్రోమో వైరల్‌గా మారింది. అసలే బుల్లితెర ప్రేక్షకులకి చిరంజీవి ప్రత్యక్షంగా కనిపించడం అంటేనే పండుగ లాంటిది. దీంతో మెగా అభిమానులు, టీవీ వీక్షకులు ఈ ఎపిసోడ్ కోసం ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. మొత్తానికి ఈ సినిమాని డిజైన్ చేయడంలో అనిల్ రావిపూడి ప్రత్యేకమైన వ్యూహంతో ముందుకెళ్తున్నట్లు– తెలుస్తోంది. టార్గెటెడ్ ప్రోమోషన్ రూపంలో సినిమా మీద బజ్‌ను నెమ్మదిగా పెంచుతున్నాడు. ఇది థియేటర్‌ల వద్ద మంచి ఓపెనింగ్స్ రాబట్టేందుకు ఉపయోగపడేలా ఉన్నది.

# నిర్మాతగానూ సక్సెస్ అందుకుంటున్న నాని

నటుడిగా మాత్రమే కాదు, నిర్మాతగా కూడా దూసుకుపోతున్నాడు నాని. నాని నిర్మించిన ప్రతీ సినిమా ఒక ప్రత్యేకతను కలిగి ఉండడంతో నిర్మాతగా ఆయన తీసే సినిమాలపై కూడా ప్రేక్షకులలో ఆసక్తి నెలకొంది. ఇటీవల 'కోర్ట్' మరియు 'హిట్ 3' వంటి సినిమాలతో నిర్మాతగా నాని భారీ విజయాలు అందుకున్నాడు. ముఖ్యంగా హిట్ ఫ్రాంఛైజీ తన ప్రొడక్షన్ హౌస్ నుంచే కొనసాగుతుండటం గమనార్హం. ఈ రెండు సినిమాలు బాక్సాఫీస్ వద్ద మంచి కలెక్షన్లు సాధించాయి. అయితే ఈ ఫేజ్‌లో నటుడిగా కన్నా నిర్మాతగా నాని ఎక్కువ సక్సెస్‌లో ఉన్నాడన్నది పరిశ్రమలో చర్చనీయాంశంగా మారింది. నాని సినిమా ఎంపికలో తన టేస్ట్‌కి తగిన కథలనే సెలెక్ట్ చేస్తాడు. కథను నిర్మాతగా కాకుండా, ఒక సాధారణ ప్రేక్షకుడిగా వినడం వల్లే అతడి జడ్జిమెంట్ నూరుకి నూరుపాళ్లు సక్సెస్ అవుతుంది. 'అ!' సినిమాతో నిర్మాతగా తన ప్రయాణాన్ని ప్రారంభించిన నాని, తాజాగా హిట్ సినిమాతో తన స్థాయిని పెంచుకున్నాడు. నాని ..శ్రీకాంత్ ఓదెల డైరెక్షన్‌లో చిరంజీవితో ఓ భారీ సినిమాను ప్రొడ్యూస్ చేయడానికి సిద్ధమవుతున్నాడు. ఇది అధికారికంగా ప్రకటించనప్పటికీ, ఇండస్ట్రీ వర్గాల్లో ఈ ప్రాజెక్ట్ గురించి జోరుగా చర్చ నడుస్తుంది..అయితే ఈ ప్రాజెక్టు కన్నా ముందు ఒక చిన్న బడ్జెట్ సినిమా కూడా నాని నిర్మాణంలో రాబోతున్నట్టు– సమాచారం. అయితే, దాని వివరాలు ఇంకా బయటకు రాలేదు. నటుడిగా నాని ప్రస్తుతం శ్రీకాంత్ ఓదెల దర్శకత్వంలో 'ప్యారడైజ్' అనే సినిమా చేస్తున్నాడు. తర్వాత సుజిత్ డైరెక్షన్‌లో మరో భారీ సినిమాకు కూడా గ్రీన్ సిగ్నల్ ఇచ్చాడు. నాని నిర్మాతగా తీసే ప్రతి ప్రాజెక్ట్‌కి తన మార్క్ టచ్ ఇవ్వడం, కాస్టింగ్ నుంచి క్రూ సెలెక్షన్ వరకు ప్రతీ స్టెప్‌లోను తగు జాగ్రత్తలు తీసుకోవడం వల్లే ఆయన నిర్మాణంలో వస్తున్న సినిమాలు ప్రేక్షకులను ఆకట్టుకుంటున్నాయి.

# సిద్ధూ కొత్త సినిమా బడాస్

టాలీవుడ్‌లో తనకంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకొని వరుస సినిమాలతో అలరిస్తున్నారు యంగ్ హీరో సిద్ధూ జొన్నలగడ్డ . తాజాగా ఆయన మరో కొత్త సినిమాను ప్రకటించారు. ఈ విషయాన్ని తెలుపుతూ నిర్మాణసంస్థ ఓ ఆసక్తికర పోస్టర్‌ను పంచుకుంది. 'బడాస్' పేరుతో ఇది రానున్నట్లు– తెలిపింది. రవికాంత్ దర్శకత్వంలో రానున్న ఈ చిత్రాన్ని సితార ఎంటర్–టైన్‌మెంట్స్ బ్యానర్‌పై నాగవంశీ నిర్మిస్తున్నారు. వచ్చే ఏడాది 'బడాస్' విడుదల కానుంది. మీరు ఇప్పటివరకూ హీరోలను, విలన్‌లను చూసి ఉంటారు. కానీ, ఇప్పుడు వారికి మించి చూస్తారు. ఈసారి కనికరం లేకుండా ఫైర్ సెట్ చేస్తాడు అని నిర్మాణ సంస్థ ప్రకటించింది. దీనికి సంబంధించిన పూర్తి వివరాలను త్వరలోనే వెల్లడించనున్నారు. మంచి హిట్ కోసం ఎదురుచూస్తున్నారు సిద్ధూ జొన్నలగడ్డ. ఇటీవల 'జాక్' సినిమాతో ప్రేక్షకులను పలకరించారు. అయితే ఆ చిత్రం ఆశించిన స్థాయిలో విజయం సాధించలేదు. ప్రస్తుతం ఆయన 'తెలుసు కదా'లో నటిస్తున్నారు. రాశీ ఖన్నా, శ్రీనిధి శెట్టి కథానాయికలు. నీరజ కోన దర్శకత్వంలో తెరకెక్కుతోన్న ఈ చిత్రం అక్టోబర్ 17న ప్రేక్షకుల ముందుకురానుంది.

# మీతో స్క్రీన్ షేర్ చేసుకోవడం అదృష్టం

## వార్-2 మూవీపై కియారా ఆసక్తికర పోస్ట్

ప్రపంచవ్యాప్తంగా ఉన్న సినీ ప్రియులు ఎదురుచూస్తున్న చిత్రాల్లో 'వార్ 2'ఒకటి. అయాన్ ముఖర్జీ దర్శకత్వంలో రానున్న ఈ సినిమాలో హృతిక్ రోషన్, ఎన్టీఆర్ (కి) ప్రధాన పాత్రల్లో నటించారు. కియారా అద్వాణీ హీరోయిన్‌గా కనిపించనున్నారు. తాజాగా ఆమె ఈ సినిమాపై పోస్ట్ పెట్టారు. ప్రపంచం దీన్ని ఎప్పుడు చూస్తుందా అని ఆసక్తిగా ఉన్నట్లు పేర్కొన్నారు. ఇటీవల ఈ సినిమా షూటింగ్ పూర్తయినట్లు– తెలుపుతూ తారక్, హృతిక్‌లు పోస్ట్‌లు పెట్టారు. అందులో హృతిక్ పోస్ట్‌ను షేర్ చేసిన కియారా..ఈ సినిమా విషయంలో మీరెంత ఆసక్తిగా ఉన్నారో నేనూ అలానే ఉన్నాను. మీతో కలిసి స్క్రీన్ షేర్ చేసుకోవడం ఎప్పటికీ మర్చిపోలేని అనుభవం. ఎన్టీఆర్‌తో కలిసి అయాన్ ముఖర్జీ సృష్టించిన అద్భుతాన్ని ప్రపంచం ఎప్పుడు చూస్తుందా అని ఎదురుచూస్తున్నాను. మన టీ–మ్ మొత్తం ఈ సినిమాకు ప్రాణం పోసిందని రాసుకొచ్చారు. ఇటీవల ఈ సినిమాపై పోస్ట్ పెట్టిన ఎన్టీఆర్.. హృతిక్ ఎనర్జీ తననెంతో ఆకర్షించిందని తెలిపారు. ఈ సినిమా షూటింగ్ సమయంలో ఎన్నో విషయాలు నేర్చుకున్నట్లు– చెప్పారు. 'వార్ 2'తో అయాన్ ప్రేక్షకులకు పెద్ద సర్‌ప్రైజ్ సిద్ధం చేశారంటూ అభిమానుల్లో జోష్ నింపారు. హిట్ మూవీ 'వార్'కు సీక్వెల్ రూపొందిన స్పై థ్రిల్లర్ సినిమా ఇది. భారీ మల్టీస్టారర్‌గా రూపొందుతోన్న ఈ సినిమాను ప్రకటించిన నాటినుంచి ప్రేక్షకుల్లో అంచనాలు నెలకొన్నాయి. ఆగస్టు 14న ఈ చిత్రం విడుదల కానుంది.



# దడక్ సీక్వెల్‌లో త్రిప్తి డిమ్రి

మరాఠీలో సూపర్ హిట్ అయిన సినిమా సైరాత్. రెండు వేరు వేరు కులాల మధ్య జరిగిన ప్రేమ కథగా వచ్చిన ఈ సూపర్ హిట్ సినిమా అనేక భాషల్లో రీమేక్ అయి హిట్ అయింది. అలా బాలీవుడ్ లోను దడక్ పేరుతో రీమేక్ చేసారు. శశాంక్ ఖైతాన్ దర్శకత్వంలో ఇషాంత్ కట్టర్ హీరో గా నటించగా ప్రముఖ నిర్మాత కరణ్ జోహార్ నిర్మించగా అజయ్, అతుల్ సంగీతం అందించారు. అలనాటి అందాల తార శ్రీదేవి కుమార్తె జాన్వీ కపూర్ ఈ సినిమాతోనే సిల్వర్ స్క్రీన్ ఎంట్రీ- ఇచ్చింది. అయితే ఇప్పుడు ఈ సినిమాకు స్వీక్వెల్ గా దఢక్ 2 ను వస్తోంది. అయితే తీసిందే రీమేక్ సినిమా దానికి మళ్ళీ సీక్వెల్, ఏంటో బాలీవుడ్ మేకర్స్ వెర్రి అనే కామెంట్స్ చేస్తున్నారు నెటిజన్స్. సరైన కథలు లేక ఇలా రీమేక్స్ తో గడిపేస్తున్నారు అని టాక్ వినిపిస్తోంది. పోనీ సీక్వెల్ ను అయినా ఫస్ట్ పార్ట్ లో నటించిన వారితో చేస్తున్నారా అంటే అది లేదు. సిద్ధాంత్ చతుర్వేది హీరోగా యానిమల్ ఫేమ్ త్రిప్తి డిమ్రి హీరోయిన్ గా తెరకెక్కుతోంది దఢక్ 2. అందుకు సంబందించి ఫస్ట్ లుక్ పోస్టర్ ను కూడా రిలీజ్ చేసారు. ఈ సీక్వెల్ కు సాజిద్ ఇక్బాల్ దర్శకత్వం వహిస్తుండగా ధర్మ ప్రొడక్షన్స్ బ్యానర్ పై కరణ్ జోహార్ నిర్మిస్తున్నాడు. జీ స్టూడియోస్ సమర్పణలో వస్తున్న ఈ సినిమా ట్రైలర్ ఈ నెల 11న రిలీజ్ కానుంది. అలాగే ఈ ఏడాది ఆగస్టు 1న రిలీజ్ కాబోతుంది